بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

సంపుటి: 8

సంచిక : 04

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

26 జనవరి 2023 క్రీ, శ. 03 రజబ్ 1444 హి,ఖ. 26 సులహ్ 1402 హి, శ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنَّمَا الۡمُؤۡمِنُوۡنَ
الَّذِیۡنَ اِذَا ذُکِرَ اللّٰہُ
وَجِلَتۡ قُلُوۡبُہُمۡ

**అనువాదం:** అల్లాహ్ జపము చేయబడినప్పుడు ఎవరి హృదయములు భయపడునో వారే విశ్వాసులు.

**(అన్ఫాల్: 03).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰہُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**నా దృష్టిలో గర్వితుడిని మించిన విగ్రహారాధకుడు, దుష్టుడు మరొకడు లేడు. గర్వితుడు దేవున్ని ఏ విధముగాను పూజించడు. అతడు తనను తానే పూజించుకుంటాడు.**

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

**విలాసంను వీడవలెను:-**

అతిథుల అవసరాల కొరకు ఒక గృహాన్ని నిర్మించవలసిన అవసరం ఏర్పడినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం “ఇటుకలపై, రాళ్ళపై ధనమును ఖర్చు చేయడం వ్యర్థమని, కొన్ని రోజులకు అనుకూలముగా ఉండునట్లుగానే ఇంటిని నిర్మించుకోవాలి” అని పదే పదే సూచించేవారు. వడ్రంగి ఉలి తో తలుపులు, కిటికీలను కళాత్మకంగా చేస్తుండగా హుజూర్ వారిని అడ్డగించి ఇలా అన్నారు.

‘‘ఇది కేవలం విలాసవంతం. అనవసరముగా సమయాన్ని వృధా చేస్తున్నారు. త్వరగా పనిని పూర్తి చేయండి. మరల ఇలా అన్నారు. మాకు ఏ ఇంటితో ఏ విధమైన ప్రీతి లేదని అల్లాహ్‌కు తెలుసు. మేము మా ఇంటిని మాకు మరియు మా మిత్రులకు సమానమైనదిగా భావిస్తుంటాము. కలిసి మెలసి కొన్ని రోజులు జీవించాలనేది యే నా ఆకాంక్ష. మరల ఇలా తెలిపారు.నలువైపుల మన జమాఅత్ సభ్యుల గృహాలు ఉండవలెను. మధ్యలో మా ఇల్లు ఉండవలెను. మా ఇంటి వైపు ప్రతి ఇంటి యొక్క కిటికి ఉండవలెను. ప్రతిరోజు ప్రతి ఒక్కరి తో మాట్లాడుటకు నాకు అనుకూలంగా ఉండవలెను.

సేవాదృక్పథం:-

ఒకసారి జరిగిన ఘటన ఇది. నూతనంగా నిర్మించిన మా ఇంటిలో ఒక మంచం ఉండేది. అందులో మౌల్వీ అబ్దుల్ కరీం గారు పడుకొని ఉన్నారు. అక్కడే హుజూర్ గారు అటు ఇటు నడుస్తూ ఉన్నారు. కొద్ది సమయం తరువాత మేలుకువ రావడంతో చూడగా, హుజూర్ మంచం క్రింద నేలపై పడుకున్నారు. మౌల్వీ గారు గౌరవం కొరకు నిలబడ్డారు. హుజూర్ గారు చాలా ఆప్యాయతతో మీరు ఎందుకు నిలబడ్డారు? అని అడిగారు. అందుకు మౌల్వీగారు గౌరవార్థం అని సమాధానం ఇచ్చారు. అందుకు హుజూర్ గారు ఇలా తెలిపారు.

“నేను నీకు కాపాల కాస్తున్నాను. పిల్లలు అడుకుంటున్నారు, అల్లరి చేస్తున్నారు. వారి వలన ఎక్కడ నీ నిద్రకు భంగం కల్గుతుందో అని నేను వారిని అడ్డుకుంటున్నాను.”

విధేయత:-

హుజూర్‌తో సంభాషించుటకు ప్రజలకు పూర్తి స్వాతంత్ర్యము ఉండేది. ప్రతి ఒక్కరు ఎలాంటి ఆటంకం లేకుండానే హుజూర్ తో మాట్లాడేవారు. ఈ ఆంశంను గూర్చి హుజూర్ గారు ఇలా తెలిపారు.

“రాబంధువుకు భయపడినట్లుగా ప్రజలు నాకు భయపడాలనే ఉద్దేశంతో నేను నిగ్రహముగా, భయంకరముగా కూర్చోవాలనుకోవడం లేదు. విగ్రహంలా కూర్చోవడాన్ని నేను చాలా అయిష్టపడుతాను. నేను విగ్రహారాధనను రూపుమాపడం కోసం వచ్చాను. అంతేగాని నేనే విగ్రహంలా కూర్చొనిఉండాలని, ప్రజలు నన్ను పూజించాలని కాదు. నేను నా ఉనికికి ఇతరులపై ఆవగింజంత కూడ ప్రాధాన్యతను ఇవ్వను. నా దృష్టిలో గర్వితుడిని మించిన విగ్రహారాధకుడు, దుష్టుడు మరొకడు లేడు. గర్వితుడు దేవున్ని ఏ విధముగాను పూజించడు. అతడు తనను తానే పూజించుకుంటాడు. (మల్ఫూజాత్, సంపుటి-1, పుట-421, 2018 ఎడిషన్ ,ప్రచురణ; ఖాదియాన్)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2363) హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఒకసారి ఒక వ్యక్తి దారిలో వెళ్ళుచున్నాడు. అతనికి తీవ్రంగా దాహం వేసింది. అతడు ఒక బావిలోకి దిగి అందులో నుండి మంచినీటిని త్రాగినాడు. ఆ తరువాత అతడు పైకి వచ్చి చూడగా ఒక కుక్క దహంతో తల్లిడిల్లి పోతుంది. దహం వలన అది బురదను నాకుతున్నది. ఆ దృశ్యాన్ని చూసిన ఆ వ్యక్తి మనస్సులో తనకు ఇబ్బంది కల్గినట్లుగానే ఆ కుక్కకు కూడ ఇబ్బంది కల్గుతుంది అని భావించి అతడు తన తోలు సాక్సును నిటితో నింపుకొని, దానిని నోటితో పట్టుకొని ఎక్కుతూ పైకి వచ్చాడు. ఆపై ఆ కుక్కకు నీటిని త్రాగించాడు. అల్లాహ్ తాలా అతని పనిని గౌరవించాడు. అతని పాపములను క్షమించాడు. అందుకు అనుచరులు ‘‘ఓ రసూలుల్లాహ్! జంతువులకు మంచి నీటిని త్రాపించడం వలన కూడ పుణ్యం లభిస్తుందా?’’ అని అడిగారు. అప్పుడు హుజూర్ (స) ఇలా సమాధానం ఇచ్చారు. ప్రతి ప్రాంతం వలన పుణ్య ఫలము లభిస్తుంది. అది అప్పుడే చేసినదై ఉండవలెను. (అనగా ప్రతి జంతువుతో మంచిగా వ్యవహరించడం వలన పుణ్యఫలం లభిస్తుంది.) (సహి బుఖారి, సంపుటి 4, కితాబుల్ మసాఖాతం, ప్రచురణ 2008, ఖాదియాన్.)

**ఖుర్ఆన్ మజీద్ అన్నింటికంటే ముందుగా దైవత్వ స్థాపన మరియు అన్యారాధనను రూపుమాపుము అనే ఆదేశాన్ని ఆదేశించింది.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు బనీ ఇస్రాయీల్ అధ్యాయానికి చెందిన 24వ సూక్తిని వివరిస్తూ ఇలా తెలిపారు.

మానవుడు తన వ్యవస్థను కాపాడుకొనుటకు ఆధారమైన విధానంను గూర్చి అల్లాహ్ తాలా ఇప్పుడు ఇలా తెల్పుచున్నాడు. ఖుర్ఆన్ కరీం యొక్క బోధనల సారంశమును తెలియజేస్తూ ఈ ఆంశంను గూర్చి ఇలా తెలిపాడు. మార్గదర్శనం పొందు రోజులలో ఈ ఆదేశాలను అనుసరించడంతో పాటు, వాటి పట్ల గమనిస్తూనే ఉండాలి. అప్పుడే మీరు పతనం నుండి కాపాడుకో గల్గుతారు. లేనిచో మీరు ప్రగతిపై స్థిరముగా నిలవలేరు.

ఖుర్ఆన్ మజీద్ అన్నింటికంటే ముందుగా దైవత్వ స్థాపన మరియు అన్యారాధనను రూపుమాపుము అనే ఆదేశాన్ని ఆదేశించింది. ప్రాపంచిక అధికారం చేజిక్కిన్నప్పుడు ప్రజలలో మూఢనమ్మకాలు మరియు అన్యారాధన భావాలు జన్మిస్తుంటాయి. అందుకే ఎక్కడైతే అభివృద్ధిని గూర్చి భవిశ్యవాణి చేయడమైనదో అక్కడే రాభోవు కాలంలో ఎదురయ్యే ప్రమాధాలను గూర్చి కాపాడుకొమ్మని ఆదేశించడం జరిగింది. వాటిని గూర్చి హెచ్చరించడం జరిగింది. దైవత్వంనకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వడానికి గల కారణం అన్యారధన లేనిచో పాపమే జరుగదు.

నా దృష్టిలో పాపములన్నియు అన్యారాధనకు చెందిన శాఖలుగానే చెప్పుకోవచ్చును. మానవుడు అల్లాహ్ తాలా మొక్క ఉనికి మరియు సుగుణాలపై సంపూర్ణ విశ్వాసాన్ని, నమ్మకాన్ని కల్గి ఉండక పోవడం వలనే మానవుడు పాపములకు పాల్పడుతాడు. పాపత్ముడు అవుతాడు. దైవత్వపు ఆంశం పుణ్య కార్యముల కోసం ఒక భీజంను పోలినట్లుగా ఉంటుంది. అన్ని మతాలు, అన్ని సుగుణాలు ఈ కేంద్రీయ బింధువు చుట్టే చక్కర్లు కొడుతుంటాయి.

ఈ సంచికలో ...........

1) 09 డిసంబర్ 2022 నాటి జుమా ప్రసంగం ..........2 పేజిలో.

2) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర (మానవ విలువల కోణంలో) .....10 వ పేజిలో.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

వారు రజి ప్రవక్తుత్వ గ్రంథానికి కనిపించు ఒక ప్రతీకా లాంటి వారు. (హజ్రత్ మసీహ్ మౌవూద్)

వారు ఇరువురి (హజ్రత్ అబూబకర్ రజి మరియు ఉమర్ రజి) ఖిలాఫత్ కాలంలో అమితమైన ఫలములు ఇస్లాంలో అంతర్లీనమైనాయి. ఎన్నో విధాల విజయాలు, సఫలీకృతలతో పాటు పరిపూర్ణంగా పరిమళాలను వెదజల్లసాగాయి.

వారి రజి గారి విశిష్టతలు సూర్యతేజస్సు వలే ఎంతో స్పష్టమైనవి.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులందరిలో మరెవ్వరికి సిద్దీఖ్ అనే బిరుధును అనుగ్రహించకుండా వీరి ఒక్కరికే అనుగ్రహించారు. తద్వారా ఆ బిరుధు వారిస్థాయిని, గౌరవాన్ని, ఉన్నతను బహిర్గతమొనర్చును.

ఇస్లాం పేరును విస్తరింపజేయడంలో మరియు సర్వశ్రేష్టులు సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడంలోనే వారు అన్ని రకాల ఆనంధాలను పొందేవారు.

అబూబకర్, ఉమర్, ఉస్మాన్ , అలీ రిజ్వానుల్లాహీ అజ్మయీన్‌ల గుణగణాలను అలవర్చుకోనంత వరకు ఏ వ్యక్తి కూడ ముసల్మానుడు, విశ్వాసుడు అనబడడు అనే విషయాన్ని నేను ఎరుగుదును. వారు ప్రపంచాన్ని ప్రేమించేవారు కాదు. నిజానికి వారు తమ జీవితాలను దైవ మార్గంలో అర్పించారు.

హజ్రత్ అబూబకర్ రజి ఇస్లాం కొరకు రెండవ ఆదమ్ లాంటి వారు.

వారు రజి ఇస్లాంను నిస్సహాయత గల, నిరాధార, బలహీన, కుంగిన వ్యక్తి వలే పొందారు. కావున వారు నేర్పరి వలే, దాని తేజస్సును, ఉత్సాహాంను తిరిగి తీసుకవచ్చేందుకు నిలబడ్డారు. దోపిడికి గురైన వ్యక్తి వలే తమ తప్పిపోయిన వస్తువును అన్వేషించు పనిలో నిమగ్నమైపోయారు. చివరికి ఇస్లాం తన పూర్వవైభవం, మృదుత్వం, సుందరత్వం, తేజస్సుతో, స్వచ్ఛమైన తియ్యటి నీటి వలే తిరిగి వచ్చింది. ఇవన్నియు ఆ న్యాసవంతుడైన దాసుని స్వచ్ఛత వలన సాధ్యమైయ్యాయి.

"వారు రజియల్లాహ్ అన్హ్ గారు సంపూర్ణ దైవజ్ఞానాన్ని కల్గియున్న దైవాంశసంభోదితులు. ఎంతో సుతిమెత్తని స్వభావం గలవారు, చాలా దయాగల మనస్థత్వం గలవారు, సాధారణమైన, సామాన్యమైన విధానంలో జీవితాన్ని గడిపేవారు. చాలా క్షమాగుణం కల్గినవారు. దయా మరియు కరుణలకు వారు నిండు ప్రతిరూపం.

బద్రీ అనుచరుల ప్రస్తావనలో వీరిది చివరి ప్రస్తావన. నేటి వరకు కొనసాగింది. ఈ రోజుతో ముగిసింది. బహుశా కొంత మంది అనుచరుల ప్రస్తావనలో కొన్ని వివరాలు తరువాత సమకూర్చినారు. సమయం దొరికినప్పుడు నేను వాటిని ప్రస్తావించుతాను. లేనిచో బద్రీ అనుచరుల అంశాలను ప్రచురించుతున్నప్పుడు ఆయా అనుచరులు వివరాలను పొందుపర్చడం జరుగుతుంది.

అల్లాహ్ తాలా మనందరికి అనుచరుల అడుగుజాడలో నడుచుకునే భాగ్యాన్ని కల్పించుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 09 డిసంబర్ 2022, (09 ఫతహ్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ - اَلرَّحْمٰنِ الرَّحِيْمِ - مٰلِكِ يَوْمِ الدِّيْنِ -

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ - اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ -

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ -

గత జుమా ప్రసంగం చివరిలో నేను హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు నుగూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి కొన్ని ఉపదేశాలను ప్రస్తావించాను. ఈ క్రమంలోనే హుజూర్ (అ) గారి మరికొన్ని ఉపదేశాలున్నాయి. నేడు వాటిని ప్రస్తావించుతాను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు. " నిస్సందేహముగా అబూబకర్ సిద్దీఖ్ రజి మరియు ఉమర్ ఫారూఖ్ రజిలు అల్లాహ్ కొరకు ఎన్నో శిఖరస్థాయి అవరోధాలను ఎదుర్కొనుటలో అమీరులుగా నిలిచారు. వారు నాగరికులకు, అనాగరికులకు కూడ సత్య సందేశాన్ని అందించారు. ఈ క్రమంలో వారి సత్య సందేశం సుదూర ప్రాంతంలో ఉన్నటువంటి దేశాల వరకు చేరుకున్నది. ఫలితముగా వారి ఇరువురి ఖిలాఫత్‌లో ఇస్లాం అసంఖ్యాకమైన సఫలీకృతములను చేజిక్కించుకున్నది. అదే విధముగా ఎన్నో విజయములు, వికాసములతో కూడిన సంపూర్ణ సుగంధ సువాసనలతో పరిమళించింది.

హజ్రత్ సిద్దీఖే అక్బర్ రజి కాలంలో ఇస్లాం అనేక రకాల (విపత్తులలో) మంటలతో అల్లాడిపోసాగింది. బహిరంగ మోసాలతోనే ఇస్లాంపై దాడులకు పాల్పడే అవకాశాలు అధికమయ్యాయి. లూటి చేసిన తరువాత విజపు నినాదాలు చేయాలనుకున్నారు. అలాంటి క్లిష్ట సమయంలో హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి గారి స్వచ్ఛత వలన సర్వశ్రేష్టుడైన అల్లాహ్ ఇస్లాంకు సహాయం అందించుటకు ముందుకు వచ్చాడు. అగాధాల నుండి ఇస్లాం జీవనాన్ని బయటికి తీశాడు. ఫలితముగా ఇస్లాం అతి దుస్థితమైన పరిస్థితుల నుండి శ్రేష్టమైన పరిస్థితికి చేరుకున్నది. కావున ఇట్టి సహాయకుడికి కృతజ్ఞతలు తెల్పుకోవడం మనకు ధర్మబద్ధత అవుతుంది. ఇందుకోసం శత్రవులను లెక్కచేయకూడదు. కావున నీ నాయకులు మరియు దైవాంశా సంబోధితులైన సల్లల్లాహు అలైహి వసల్లంకు సహాయం చేసిన, నీ ధర్మమును, నీ గృహమును కాపాడిన, అల్లాహ్ ప్రీతి కొరకు నీ శ్రేష్టతను ఆశించిన, నీ నుండి ప్రతిఫలమును ఆశించని ఆ మహోన్నతుని నుండి నీ ముఖమును త్రిప్పుకొనకుము. అన్నింటికైన ఆశ్చర్యకరమైన విషయమేమనగా ఇలాంటి హజ్రత్ సిద్దీఖే అక్బర్ రజి గారి ధార్మికతను ఎలా తిరిస్కరించగలరు?. వాస్తవమేమనగా, వారి రజి అమోఘమైన విశిష్టతలు సూర్యుని కాంతివలే ప్రకాశిస్తున్నాయి. నిస్సందేహముగా ప్రతి విశ్వాసి వారు రజి నాటిన వృక్షాల ఫలములను తింటున్నాడు. వారు నేర్పించిన విజ్ఞానం నుండి ప్రయోజకుడు అవుతున్నాడు. వారు మన ధర్మం కొరకు ప్రకాశించు

తేజస్సును, మన ప్రపంచం కోసం శాంతి, సామరస్యతలను అందించారు. ఎవరైతే ఈ అంశాలను తిరస్కరిస్తారో వారు అసత్యమాడినట్లు, వినాశనం మరియు షైతాన్‌లతో మమేకమై పోయాడని అర్థం. " మరల ఇలా తెలిపారు. " వారి కీర్తి ప్రతిష్టలను అనుమానించు వారు చాలా పెద్ద తప్పు చేసినవారగుదురు. ఎందుకనగా వారు అధిక నీటిని తక్కువ నీటిగా భావించారు. ప్రప్రథమ స్థానపు గౌరవనీయులు, అభినందనీయులను అవమానించు వ్యక్తి కోపానికి గురిఅవును. "

మరల ఇలా తెలిపారు. " హజ్రత్ సిద్దీఖే రజి గారి వ్యక్తిత్వం దయ, భయాందోళనలు, ఆసక్తి, అభిమానం, అప్యాయతల సమ్మేళనం. వారి స్వాభావిక గుణం సత్యత, స్వచ్ఛతలో పరిపూర్ణం, సంపూర్ణంతో నిండియున్నది. పైగా మహోన్నతుని వైపు సంపూర్ణతతో సమ్మేళితమైనారు.

మనస్సు మరియు మనోవాంచల రహితముగా, క్రామక్రోదముల నుండి , వాటి భావాల నుండి పూర్తిగా దూరముగా ఉండేవారు. వారు ఎన్నో జాగ్రతలను పాటించేవారు. వారి ద్వారా సంస్కరణయే సాధ్యమైనది. వారి రజి ద్వారా విశ్వాసుల ప్రయోజనాలు, లాభాలే బహిర్గతమైనాయి. వారు బాధించు, నొప్పించు ఆరోపణల నుండి పవిత్రులు. అందుకే నీవు వివాదస్పధముల వైపు చూడకుము. కేవలం వారిలోని మంచి తత్వంను మాత్రమే చూడుము. వారు తమ కుమారులు, కుమార్తేలను ప్రాపంచిక పరంగా ధనవంతులను చేయాలనే ఉద్దేశంతో లేదా తమ అధికారంలో పర్యవేక్షకులను చేయాలని అల్లాహ్ ఆదేశాలు, అతని ప్రీతి నుండి తమ శ్రద్ధను మరల్చలేదు కదా!. వారు తమ నత్యవసరాల మేరకు మాత్రమే ప్రపంచం నుండి ప్రయోజనాలను పొందారు కదా!. మరి అలాంటి మహోన్నతుని గూర్చి వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వంశీయులపై దౌర్జన్యం చేశారని మీరు ఎలా భావిస్తున్నారు. ?. " (సిర్రుల్ ఖిలాఫా (అనువాదం) పుట 79-82)

మరల వారు రజి ఇలా తెలిపారు. " అల్లాహ్ సిద్దీఖ్ (అక్బర్) రజిను కరుణించు గాకా!, వారు రజి ఇస్లాంకు ప్రాణం పోశారు. ద్రోహులను అంతమొందించారు. ప్రళయదినం వరకు తమ సత్కార్యముల అనుగ్రహాలను కొనసాగింపజేశారు. వారు రజి చాలా ఎక్కువగా వేడుకునేవారు, దైవంతో మమేక మయ్యేవారు. విలాపన, దుఆలు మరియు అల్లాహ్ సన్నిధిలో మోకరిల్లుతూ ఉండడం, దైవ సన్నిధిలో విధయతతో సాష్టాంగం పడిపోవడం, దైవ ఆస్థానంను పటిష్టముగా పట్టుకోవడం వంటివి వారి అలవాట్లు. వారు సజ్దా సమయంలో దుఆల స్థితిలో పూర్తి శక్తియుక్తులను ఖర్చుచేయుదురు, ఖుర్‌ఆన్ పారాయణ సమయంలో రోధించేవారు.

వారు రజి నిస్సందేహముగా ఇస్లాం మరియు అవతార పురుషులకు గర్వకారకులు. వారి రజి స్వాభావికత సర్వోన్నతులైన సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వాభావికతకు సమీపంగా నున్నది. వారు రజి ప్రవక్తుత్వ పరిమళాలను అస్వాధించుటకు అసంఖ్యాక ప్రజలలో ప్రప్రథమముగా నిలిచారు. ప్రళయ కారకులు (సల్లల్లాహు అలైహి వసల్లం) ద్వారా బహిర్గతమైన ఆధ్యాత్మిక ప్రళయ తాండవ దృశ్యాలను వీక్షించు వారిలో ప్రప్రథములు వారు రజి. అంతేగాకా మలినమైన దుప్పట్లను పరిశుభ్రం చేసుకొని, పవిత్రముగా మార్చుకున్న ప్రజానికంలోని వారు రజి గారే ప్రప్రథములు. ప్రవక్తల అత్యధిక విశిష్టతలలో ప్రవక్తలను పోలిన వారు వీరే రజి.

ఖుర్‌ఆన్ కరీంలో వారి రజి ప్రస్తానను గాకుండా మరే అనుచరుని ప్రస్తావన ఊహాపరంగా, సార్వత్రికముగా, ఖచ్చితముగా, నమ్మకముగా లేదని మనం చెప్పవచ్చును. ఊహాజనికం అనేది సత్యంనకు భిన్నముగా చూసినచో ఎలాంటి ప్రాధాన్యత లేనిది. అది (సత్య) ప్రియులను ఏ మాత్రం సంతృప్తిని పర్చదు. వారితో శత్రుత్వంను కోరుకొను వ్యక్తి అతనికి మరియు సత్యానికి మధ్య ఒక మూసివేయబడిన ద్వారమును పొందును. సత్యవంతుల నాయకుల వైపు శ్రద్ధను చూపనంత వరకు ఆ ద్వారము తెరుచుకోనే తెరుచుకోదు. "

(సిర్రుల్ ఖిలాఫా, (అనువాదం) పుట 99-100)

మరల వారు (అ) ఇలా తెలిపారు: " సిద్దీఖ్ రజి గారి జననం అనుగ్రహపు మూలలవైపు ఆసక్తి కరముగా, మరియు దయప్రపూర్ణుడి సందేశహరులు సల్లల్లాహు అలైహి వసల్లం వైపు ఆకర్షింపబడు రూపంలో జరిగింది. వారు రజి ప్రవక్తుత్వ సుగుణాలను ప్రదర్శించుటకు మానవ జాతి మొత్తంలోనే అత్యధిక అర్హులు. సర్వశ్రేష్టులైన సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖలీఫాగా ఎన్నుకోబడుటకు ప్రప్రథములు. తాను అనుసరించు మహోన్నతునితో ఏకీభవిస్తూ, అందుకు అనుగుణముగా నడుచుకోవడానికి గొప్ప అర్హులు. అదే విధముగా ఇతర సుగుణాలు, లక్షణాలు, అలవాట్లను అలవర్చుకోవడంలో, మానసిక, ప్రలోభపేరిత సంబంధాలను వీడుటలో హుజూర్ (స) గారికి ఎంతటి ప్రతిచాయచిత్రులనగా ఖడ్గాలు, భర్ఛీల బలాలతో వారి మధ్యలో దూరాన్ని సృష్టించలేము. వారు రజి ఈ స్థితిలోనే ఎల్లప్పుడు కొనసాగారు. కష్టాలు, భయాందోళనలకు గురిచేయు పరిస్థితుల నుండి, శాపనార్థములు, అవమానములకు ఎన్నడు కలత చెందలేదు.

వారి ఆధ్యాత్మిక ప్రావీణ్యతలో సత్యత, స్వచ్ఛత, నిలకడ, ధార్మికత వంటి విశిష్టతలు గలవు. ప్రపంచం మొత్తం ధర్మభ్రష్టతను అవలంభించినా కూడ వారు కలత చెందలేదు, వెనుకడుగు వేయలేదు. నిజానికి అనుక్షణం వారు ముందడుగు వేస్తూనే పోయారు. ఈ కారణం చేతనే అల్లాహ్ తాలా ప్రవక్తల ప్రస్తావన ఆనంతరం వెనువెంటనే సత్యవంతులను గూర్చి ప్రస్తావించాడు. ఈ క్రమంలోనే ఇలా తెలిపాడు. ఫ ఉలాయిక మఅ ల్లజీన అన్‌అమ ల్లాహు అలైహిం మిన్ననబియ్యీన వసిద్దీఖీన వ ష్షుహదాఅ ఇ వస్సాలిహీన (నిసా:70) ఈ సూక్తిలో సిద్దీఖ్ (అక్బర్ రజి) మరియు వారికి ఇతరులపై ఉన్నటు వంటి ప్రత్యేకతలను సూచించడమైనది. ఎందుకనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో వీరి ఒక్కరికి తప్ప మరే అనుచరునుకి సిద్దీఖ్ అనే బిరుధును ఇవ్వలేదు. తద్వారా వారి ఒక్కరి స్థాయి, అత్యున్నత వైభవం వంటివాటిని బహిర్గత పర్చెను.

కావున పునరాలోచన చేయువారి వలే శ్రద్ధతో ఆలోచించుము. ఈ సూక్తిలో అన్వేషకుల కొరకు పరిపూర్ణతమైన స్థాయిలను మరియు వాటి అర్హుల కొరకు ఎంతో గొప్ప సూచనలు గలవు. మేము ఆ సూక్తిని పరిశీలించినప్పుడు, దానిని గూర్చి ఆలోచించినప్పుడు ఈ సూక్తి (అబూబకర్) సిద్దీఖ్ రజిగారి పరిపూర్ణతలకు గొప్ప సాక్ష్యం. ఇందులో ఒక గొప్ప రహస్యంకూడ దాగి ఉన్నది. ఎవరైతే అన్వేషణ చేస్తారో వారిపైనే ఈ రహస్యాలు బహిర్గతమవుతాయి. కావున అబూబకర్ రజి ప్రియప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి (శుభప్రదమైన) నోటి నుండి సిద్దీఖ్ అనబడే బిరుధును పొందినవారు. ఖుర్‌ఆన్ గ్రంథం అట్టి సిద్దీఖ్‌లను ప్రవక్తలతో మమేకం చేసింది. ఈ వాస్తవం మేధావులకు అంతచిక్కలేదు. మేము అనుచరులలో మరే అనుచరుడిపట్ల ఇలాంటి బిరుధును గాని, గౌరవాన్ని గాన్ని పొందినట్లు చూడలేదు. ఈ విధముగా సిద్దీఖే అమీన్ గారి ప్రాధాన్యత నిరూపించ బడింది. ఎందుకనగా ప్రవక్తల తరువాత వారి పేరునే ప్రస్తావించడం జరిగింది. "

(సిర్రుల్ ఖిలాఫా, అనువాదం) పుట 104-107)

మరల వారు (అ) ఇలా తెలిపారు. " ఇబ్నే ఖుల్దూన్ ఇలా తెలిపారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బాధ పెరుగుతుంది. హుజూర్ (స) స్పృహ కోల్పోతున్నారు. అందువలన హుజూర్ (స) పవిత్ర సతీమణులు మరియు ఇతర కుటుంబ సభ్యులు అబ్బాస్ మరియు అలీ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంలో ఏకమయ్యారు. అంతలోనే నమాజ్ సమయమైనది. హుజూర్ (స) ఇలా అదేశించారు. ప్రజలకు నమాజ్ చదువించమని అబూబకర్‌కు చెప్పండి. (భాగం 2, పుట 62) హుజూర్ (అ) తెల్పుచున్నారు. ఇబ్నే ఖుల్దూన్ ఇలా తెలిపారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడు అంశాలను గూర్చి వసియ్యత్ చేశారు. ఆపై ఇలా అన్నారు. అబూబకర్ తలుపులు కాకుండా మస్జిద్‌లో మరెవరి తలుపులు తెరువకూడదు. అన్నింటిని మూసి వేయండి. ఎందుకనగా అనుచరులందరిలో అబూబకర్ ను మించి నాకు మేలు చేసినవారు మరెవ్వరు కూడ లేరు. " (ఇబ్నే ఖుల్దూన్ భాగం 2, పుట 62)

మరల ఇలా తెలిపారు. " ఇబ్నే ఖుల్దూన్ ఇలా ప్రస్తావించారు. " హజ్రత్ అబూబకర్ రజి వచ్చారు. మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో కూర్చున్నారు. హుజూర్ (స) ముఖముపై నుండి దుప్పటిని తీశారు. ఆపై హుజూర్ (స)ను ముద్దాడారు. ఆపై ఇలా అన్నారు. నా తల్లిదండ్రులు హుజూర్ (స) కోసం అంకితం అవుదురు గాకా!. అల్లాహ్ తాలా మీ కోసం నిర్ధేశించిన మరణపు మాధుర్యాన్ని మీరు ఆస్వాధించారు. ఇక నేటి తరువాత మీకు ఎన్నడు మరణం రాదు. " (భాగం 2, పుట 62)

మరల ఇలా తెలిపారు.: " అల్లాహ్ తాలా అబూబకర్ రజిపై ఎన్నో ఉపకారాలను కురిపించాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అత్యంత సామీప్యమును కల్పించాడు. ఇబ్నే ఖుల్దూన్ తెల్పినట్లుగా అనగా అబూబకర్ రజి

కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను తీసుకవెళ్ళిన మంచంపైనే తీసుకవెళ్ళారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధికి సమానంగా వారి రజి సమాధిని కూడ ఏర్పాటు చేశారు. (అనుచరులు) అబూబకర్ రజి సమాధిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధికి చాలా దగ్గరలో ఏర్పాటు చేశారు. వారి రజి తలను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భుజాలకు సమానంగా పెట్టారు.

వారు రజియల్లాహ్ తాలా అన్‌హు చివరిలో పలికిన ఈ వాక్యమును పలికారు. ( ఓ అల్లాహ్!) ఒక ముసల్మానుడి స్థితిలోనే నాకు మరణాన్ని ప్రసాదించుము. నన్ను సత్పురుషులలో చేర్చుము. (పుట 176) (సిర్రుల్ ఖిలాఫా, (అనువాదం) పుట 189–190 అనుబంధం)

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. “ అబూబకర్ ఒక వ్యాపారస్థుడు, దైవజనుడు. వారు అంధాకారముల తరువాత ఇస్లాం ముఖమునకు తేజస్సును ప్రసాదించారు. ఎవరైతే ఇస్లాంను వీడినారో వారితో అబూబకర్ రజి పోరాడుటకు పూర్తి స్థాయిలో ప్రయత్నించారు. ఎవరైతే సత్యాన్ని తిరస్కరించారో వారితో యుద్ధం చేశారు. ఎవరైతే ఇస్లాంను స్వీకరించారో వారితో సున్నితముగా, మృదువుగా ఆప్యాయతతో వ్యవహరించారు. వారు రజి ఇస్లాంను వ్యాప్తి చేయుటకు కష్టాలను భరించారు. వారురజి ప్రజలను విలువైన ముత్యాల వలే తీర్చిదిద్దారు. తమ శుభ సంకల్పంతో అనాగరీకులను నాగరీకులుగా తీర్చి దిద్దారు. సాంప్రదాయాలు తెలియని ఆ అజ్ఞానులకు అన్నపానియాలను సేవించు విధానాలను, సమావేశంలో కూర్చొను, వెళ్ళునట్టి పద్ధతులను, సత్కార్యములను అనుసరించు మార్గములను, యుద్ధంలో వీరత్వంతో పోరాడు మరియు ఉత్సాహంను ప్రదర్శించు విధానాలను నేర్పించారు. వారు నలువైపుల నుండి నిరాశ నిస్పహాలు వెల్లువెత్తడంను చూసి ఎవ్వరిని కూడ యుద్ధం కోసం సలహాలు అడుగలేదు. నిజానికి వారు అన్ని రకాలుగా పోరాడుటకు సిద్ధముగా ఉండేవారు. పిరికి వారి వలే, అనారోగ్యుల వలే వారికి బలహీన ఆలోచనలు కల్గలేదు. అన్ని విపత్తులు మరియు సమస్యాత్మక సందర్భాలలో వారు నిలకడగా ఉన్నారు. ఆ సమయంలో వారు రజి రజ్వా పర్వతం వలే (ఇది మదీనాలోని ఒక పర్వతం పేరు) ఎంతో ఖచ్చితముగా, పటిష్టముగా నిలబడి ఉన్నారు. ప్రవక్తుత్వ అసత్య ప్రకటనలు చేసిన ప్రతి ఒక్కరిని వారు అంతమొందించారు. అల్లాహ్ తాలా కొరకు అన్ని సంబంధాలను ప్రక్కన పెట్టారు. ఇస్లాం కలిమను వ్యాపింపజేయడంలోనే, సర్వోన్నతులైన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడంలోనే వారు అన్ని ఆనందాలను పొందేవారు.

తమ ధర్మమును రక్షించుకోవలనుకున్న వారందరు హజ్రత్ అబూబకర్ రజి హస్తమును పట్టుకోండి, పనికిమాలిన మాటలను వదిలివేయండి. మరల ఇలా తెలిపారు. నేను మాట్లాడినా ప్రతి వాక్యము మనోవాంచనలకు గురైన వ్యక్తి వలే గాని లేదా తమ పూర్వీకులను అనుసరించు వ్యక్తుల వలే గాని నేను మాట్లాడలేదు. నిజానికి నేను నడవడం ప్రారంభించిన నాటి నుండి, నేను వ్రాయడం ప్రారంభించిన నాటి నుండి నేను అన్వేషణను తమ అలవాటుగా, పరిశోధనలను లక్ష్యముగా మార్చుకోవడాన్నే ప్రియముగా భావించాను. నేను పూర్తి పరిశోధన చేశాను. మరల ఇలా తెలిపారు. నేను ప్రతి వార్తను పరిశీలించి చూస్తాను. ప్రతి విజ్ఞాన వంతుడిని అడిగి తెలుసుకుంటాను. నేను సిద్దీఖే అక్బర్‌ను నిజమైన సత్యవంతుడిగా గుర్తించాను. పరిశోధనల పరంగా నాపై బహిర్గతమైన ఆంశమేమనగా, ఎప్పుడైతే నేను ఇమాంలందరికి ఇమాంగా, ధర్మమునకు, సమాజానికి దీపమని తెలుసుకున్నానో నాటి నుండి నేను వారి హస్తమును గట్టిగా పట్టుకున్నాను. వారి రక్షణలో అభయాన్ని పొందాను. సత్పురుషులను అభిమానిస్తూ నా సంరక్షకుని కరుణనను పొందాలనుకున్నాను. మొత్తానికి ఆ కరుణామయుడైన అల్లాహ్ నన్ను కరుణించాడు. అభయాన్ని ఇచ్చాడు. నాకు సహాయాన్ని అందించాడు. నాకు శిక్షణను ఇచ్చాడు. నన్ను గౌరవనీయులైన వారిలో చేర్చినాడు. తన ప్రత్యేక కరుణతో అతడు నన్ను ఈ శతాబ్దపు సంఘసంస్కర్తగా, మరియు మసీహ్ మౌవూద్‌గా అవతరింపజేశాడు. దైవవాణులను పొందువారిలో నన్ను చేర్చినాడు. నా నుండి బాధలను దూరం చేశాడు. ప్రపంచంలో మరెవ్వరికి ప్రసాదించని ఎన్నో అనుగ్రహాలను నాకు ప్రసాదించాడు. ఇవన్నియు ఆ నిరక్షురాస్య దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అతని ప్రత్యేక స్థానమును పొందిన వారిని అభిమానించడం వలనే నాకు లభించాయి. ఓ అల్లాహ్ ! నీవు ప్రవక్తలందరిలో గొప్పవారు, ప్రవక్తలందరికి నాయకులు, ప్రపంచ మానవజాతిలోనే అత్యున్నతులైన ఆ మహానుభావులు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ మరియు సలాంలను పంపుము.

దేవుని ప్రమాణం! హజ్రత్ అబూబకర్ రజి మక్కా మదీనాలో మరియు ఇరు సమాధులలో కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగానే ఉన్నారు. దీని అర్థమేమనగా ఒకటి సమాధి లాంటి గుహ. అందులో వారు ఆందోళన పరిస్థితులలో ఒక మృతుడు దాక్కున్నట్లుగా దాక్కున్నారు. రెండవ సమాధి మదీనాలోని సర్వమానవాళిలోనే సర్వశ్రేష్టులైన సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమాధి ప్రక్కన సమాధి కలిసి యున్నది. అందుకే ఒకవేళ నీవు నీగూఢముగా పరిశీలించదలచినచో సిద్దీఖే అక్బర్ స్థాయిని అర్థం చేసుకొనుము. అల్లాహ్ తాలా వారినిగూర్చి మరియు వారి ఖిలాఫత్‌ను గూర్చియు ఖుర్‌ఆన్ మజీద్‌లో వివరముగా తెలిపాడు. అత్యంత వైభవమైన పదాలతో వారిని పొగిడారు. మరరల ఇలా తెలిపారు. నిస్సందేహముగా వారు రజి అల్లాహ్‌కు ప్రియమైన మరియు అమోఘయోగ్యమైనవారు. వారి స్థాయిని, విలువలను ఎవడో తలమాసినవాడు తప్ప మరెవరు కూడ తగ్గించి మాట్లాడలేదు. వారి ఖిలాఫత్ ద్వారా ఇస్లాం అన్ని రకాల ఆపదల నుండి దూరం గావించబడింది. మరల ఇలా తెలిపారు. వారి నాయకత్వం వలన ముసల్మానుల అదృష్టం శిఖరస్థాయికి చేరుకున్నది. ఒకవేళ సర్వశ్రేష్టుని సిద్దీఖ్, సిద్దీఖే అక్బర్ లేకున్నచో ఇస్లాం యొక్క మూల స్థంభం ఎప్పుడో కూలిపోయేది.

వారు రజి ఇస్లాంను నిస్సహాయత గల, నిరాధార, బలహీన, కుంగిన వ్యక్తి వలే పొందారు. కావున వారు నేర్పరి వలే, దాని తేజస్సును, ఉత్సాహంను తిరిగి తీసుకవచ్చేందుకు నిలబడ్డారు. దోపిడికి గురైన వ్యక్తి వలే తమ తప్పిపోయిన వస్తువును అన్వేషించు పనిలో నిమగ్నమైపోయారు. చివరికి ఇస్లాం తన పూర్వవైభవం, మృదుత్వం, సుందరత్వం, తేజస్సుతో, స్వచ్ఛమైన తియ్యటి నీటి వలే తిరిగి వచ్చింది. ఇవన్నియు ఆ న్యాసవంతుడైన దాసుని స్వచ్ఛత వలన సాధ్యమైయ్యాయి.

వారు తమ మనస్సును మట్టిలో కలిపివేశారు. తమ స్థితిగతులను మార్చుకున్నారు. కరుణా మయుడైనా అల్లాహ్ సంతోషంను కాదని మరొకదానిని ప్రతిఫలముగా ఆశించలేదు. వారు ఈ స్థితిలోనే రాత్రింభవళ్ళు గడిపారు. వారు కుళ్ళిన ఎముకలలో మూలుగును నింపేవారు. ఆపదలను దూరం చేయువారు, ఎడారులలోని తీయని ఫలములను ఇచ్చు వృక్షాలను కాపాడువారు. ప్రత్యేకమైన దైవ సహాయ సహకారాలు వారి భాగంలో నిలిచాయి. ఇవి అల్లాహ్ దయానుగ్రహాల వలనే అని చెప్పుకోవచ్చును. ఇప్పుడు మేము ఏకేశ్వరుడైన అల్లాహ్‌పై నమ్మకాన్ని పెంచుకుంటూ కొంత మేరకు సాక్ష్యాలను గూర్చి ప్రస్తావించెదము. తద్వారా మీపై కూడ ఆ విషయం స్పష్టముగా బహిర్గతమవును. ఎందుకనగా వారు ఈదురు గాలులతో వీస్తున్న తూఫాన్‌ల వంటి విపత్తులను, కుళ్ళింపజేయు అగ్నిగోళల వంటి సమస్యలన్నింటిని అంతమొందిచారు. పెద్ద పెద్ద యుద్ధాలలో వారు ఏ విధముగా చాలా నేర్పు ఉన్నటువంటి భర్చీవీరులను, ఖడ్గాపు ధీరులను నాశనం చేశారో చూడండి. ఈ విధముగా వారి అంతర్గత స్థితి వారి వ్యవహారాల వలన బహిర్గతం అవుతుంది. వారి ఆచరణలు వారి ప్రశంశనీయమైన విశిష్టతల వాస్తవానికి సాక్ష్యముగా నిలుస్తున్నాయి. అల్లాహ్ వారికి అత్యుత్తమ ప్రతిఫలములను అందించుగాకా! నిష్టాపరులకు ఇమాంగా వ్యవహరించువారిలో వారి పరిగణింపు జరుగుగాకా!. అల్లాహ్ తాలా తన ప్రియమైన వారి ధర్మము కొరకైన మనలను కరుణించుగాకా!. ఓ అనుగ్రహాల మరియు దానధర్మాల యజమాని అయినా అల్లాహ్! నా దుఆలను ఆమోదించుము. నీవే అందరికంటే ఎక్కువ కరుణించువాడవు. కరుణించువారిలో కూడ నీవే అందరికంటే శ్రేష్టుడవు.

(సిర్రుల్ ఖిలాఫా, పుట 185–187 అనుబంధం)

మరల ఇలా తెల్పుచున్నారు. “ హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి ఆదర్శమును ఎల్లప్పుడు తమ ముందుంచుకొనుము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆ కాలంను గుర్తుంచుకొనుము. ఖురైష్ శత్రువులు నలువైపుల నుండి దుష్టత్వములకు పాల్పడిన, అంతటితో ఆగకుండా హుజూర్ (స)ను హత్య చేయుటకు ప్రణాళికను సిద్ధం చేసుకున్న కాలంను గుర్తు చేసుకొనుడు. ఆ కాలం చాలా సమస్యాత్మక కాలం. అప్పుడు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ అన్‌హు తమ మిత్రుత్వపు హక్కును చెల్లించారు. అందుకు ఉదాహరణ ప్రపంచంలో మరెక్కడ లభించదు. ఇంతటి శక్తి సమార్థ్యములు స్వచ్ఛమైన

విశ్వాసం వలన కాకుండా మరే విధముగా కూడ లభించవు.

నేడు మీరు ఎంతో ప్రశాంతముగా కూర్చొని ఉన్నారు. మీరు ఒక్కసారిగా ఆలోచించండి. ఒకవేళ ఇలాంటి ఏదేని సమస్య ఎదురైనచో మీలో ఎంతమంది సహకరించుటకు ముందుకు వచ్చెదరు. ఉదా॥ ప్రభుత్వమే ఎవరెవరు ఈ వ్యక్తి బైఅత్ చేశారు అని అన్వేషణ ప్రారంభించి ఇబ్బందికి గురిచేసినచో ఎంత మంది ధైర్యంతో మేము బైఅత్ చేశామని తెల్పుటకు ముందుకు వచ్చెదరు. ఈ విషయం వినగానే కొంత మంది కాళ్ళు చేతులు ఆడడం ఆగిపోతాయనే విషయం కూడ నాకు తెలుసు. అలాంటి వారికి వెంటనే వారి ఆస్థులు మరియు బంధువులను గూర్చి, వారిని ఎక్కడ వదులుకోవలసి వస్తుందో అనే ఆలోచనలు కల్గుతుంటాయి.

మరల వారు ఇలా తెల్పుచున్నారు: " సంపూర్ణ విశ్వాసం కల్గినటు వంటి ప్రజలే కష్టాల సమయంలో తోడుగా నిలుస్తారు. అందుకే మానవుడు ఎప్పటి వరకైతే ఆచరణాత్మకముగా తమ విశ్వాసాన్ని అంతర్లీనం చేసుకోడో అప్పటి వరకు కేవలం మాటలతో ఎలాంటి ప్రయోజనం చేకూరదు. అప్పటి వరకు సాకులను కూడ వదిలి పెట్టలేదు. కష్టాలు ఎదురైనప్పుడు నిలకడ తత్వంతో ఆచరణాత్మకముగా ముందుకు వచ్చేవారు చాలా తక్కువ మంది ఉంటారు. హజ్రత్ మసీహ్ నాసిరి (అ) శిష్యులను చూడండి. కష్టాలతో కూడిన ఆ చివరి క్షణంలో అందరు వారిని ఒంటరిగా వదిలి పారిపోయారు. కొందరైతే వారి ముందే వారిని శపించారు. "

మరల వారు రజి ఇలా తెలిపారు. " మొత్తానికి హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు గారి స్వచ్ఛత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ముట్టడించినప్పుడు బహిర్గతం అయ్యింది. నిజానికి అవిశ్వాసులలో కొందరు కేవలం వారిని మక్కా నుండి మాత్రమే వెళ్ళగొట్టాలని తీర్పునిచ్చినా కూడ, అధికులు మాత్రం హుజూర్ (స)ను హత్య చేయాలని సూచించారు. అలాంటి పరిస్థితులలో హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు తమ స్వచ్ఛత, విధేయతతో కూడిన ఆదర్శమును చూపించారు. ఇది ప్రళయదినం వరకు ఆదర్శవంతముగానే నిలుస్తుంది.

ఈ సంక్లిష్ట సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్నుకున్న ఈ ప్రక్రియయే హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ అన్హు గారి సత్యతకు, అత్యున్నత విధేయతకు ఒక బలమైన నిదర్శనం. చూడండి! ఒకవేళ భారతదేశపు వైస్రాయి ఒక పని కోసం ఒక వ్యక్తిని ఎంచుకున్నచో అతడి ఎంపిక సరైనది అనబడుతుందా? లేక ఒక కాపాలాదారుడి ఎంపిక సరైనది అనబడుతుందా?." ఒకవేళ వైస్రాయి ఎంపిక చేసినచో అతని ఎంపిక సరైనది అనబడుతుందా? లేక ఒక కాపాల దారుడిదా?. మరల ఇలా తెలిపారు. " వైస్రాయి ఎంపికయే సరైనది అని నమ్మవలసి ఉంటుంది. ఎందుకనగా ఏ స్థితిలో నైతే అతడు సామ్రాజ్యానికి ఉప చక్రవర్తిగా కొనసాగుచున్నందున అతని విధేయత, దూరదృష్టి, బుద్ధికుశలతపై చక్రవర్తికి నమ్మకం ఉంటుంది. అందుకే ప్రభుత్వ అధికారాలను అతని చేతికి అందివ్వడం జరిగింది. అలాంటప్పుడు అతని సమస్యలను పరిష్కరించుతత్వంను, వ్యూహాలను ప్రక్కన పెట్టి ఒక కాపాలా దారుని ఎంపికను, సలహాను సరైనదిగా భావించడం ఏ మాత్రం సమంజసం కాదు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఎంపిక పరిస్థితి కూడ ఇదియే. ఆ సమయంలో హుజూర్ (స) వద్ద 70 నుండి 80 మంది వరకు అనుచరులున్నారు. వారిలో హజ్రత్ అలీ రజి కూడ ఉన్నారు. కాని వారందరిలో కూడ హుజూర్ (స) తమ తోటిప్రయాణికుడిగా హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్హునే ఎన్నుకున్నారు. ఇందులోని ఆంతర్యమేమిటి?. ప్రవక్త దేవుని దృష్టితో చూస్తాడు. కావున ప్రవక్తకు అల్లాహ్ తాలానుండియే అవగాహన కల్గింపబడుతుంది. అందుకే అల్లాహ్ తాలా యే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు దైవదృశ్యం ద్వారా మరియు దైవవాణుల ద్వారా ఈ కార్యసిద్ధి కొరకు అందరి కంటే ఉత్తములు, సరైనవారు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు అని తెల్పినాడు. అలా అబూబకర్ రజి అట్టి విపత్కర సమయంలో హుజూర్ (స) తోటిప్రయాణికులుగా మారినారు. .ఇది భయంకరమైన పరీక్షా సమయం. "

మరల ఇలా తెలిపారు. "మొత్తానికి హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్హు హుజూర్ (స)కు తోడుగా నిలిచారు. సూర్ అనబడే గుహలో హుజూర్ (స) దాక్కున్నారు. అవిశ్వాస దుష్టులు హుజూర్ (స)ను బాధించుటకు ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. ఈ క్రమంలోనే వెదుకుంటూ వెదుకుంటూ ఆ గుహ వరకు చేరుకున్నారు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ అన్హు ఇలా విన్నవించుకున్నారు. ఇప్పుడు వారు మన తలల వద్దకు చేరుకున్నారు. ఒకవేళ ఎవరైన కొంచం క్రిందికి వంగి చూసినా కూడ వారు మనలను చూస్తారు. మనలను పట్టుకుంటారు. అలాంటి సమయంలో హుజూర్ (స) ఇలా అన్నారు. లా తహ్జన్ ఇన్నల్లాహ్ మఅనా (తౌబ:40) ఏ మాత్రం భయపడకుము, అల్లాహ్ తాలా మనతో ఉన్నాడు. ఆ పదాలను పరిశీలించి చూడుము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజిను తమతో పాటు కలుపుకున్నారు. అందుకే ఇన్నల్లాహ మఅనా అని పలికారు. మఅనాలో వారు ఇరువురు మమేకమైపోయారు. అనగా అల్లాహ్ తాలా నీతో మరియు నాతో కూడ ఉన్నాడు. అల్లాహ్ తాలా ఒక త్రాసుపై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మరొక త్రాసుపై హజ్రత్ సిద్దీఖ్ రజిను కూర్చొపెట్టినాడు.

త్రాసులో రెండు పళ్ళెములు ఉంటాయి. ఒకదానిలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మరొక దానిలో హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజిను కూర్చొబెట్టడం జరిగింది. " ఆ సమయంలో ఇరువురు ఆపదలో ఉన్నారు. ఎందుకనగా ఈ స్థానం నుండే ఇస్లాంకు పునాది అయినా పడుతుంది లేదా అంతమైన అవుతుంది.

శత్రువులు గుహ ముందు ఉన్నారు. రకరకాల సూచనలు, సలహాల పరంపర కొనసాగుచున్నది. కొందరు ఈ గుహలో వెదకండి అని అంటున్నారు. ఎందుకనగా పాదాల గుర్తులు ఇక్కడికి చేరుకొనియే ముగుస్తున్నాయి. ..... కాని మరి కొందరు మాత్రం ఇక్కడికి మానవులు ఎలా వస్తారు? సాలేపురుగు జాలిని అల్లింది. పావురం గ్రుడ్డు పెట్టింది అని అనుకుంటున్నారు. ఇలాంటి మాటలన్నియు లోని వరకు చేరుతున్నాయి. వారు ఎంతో స్పష్టముగా ఆ మాటలను వింటున్నారు. శత్రువులు అంతం చేయాలనే ఉద్దేశంతో అక్కడికి చేరుకున్నారు. పిచ్చివారి వలే ముందుకు వస్తూనే ఉన్నారు. కాని హుజూర్ (స) గారి ధైర్యంను చూడండి. శత్రువులు తలపై ఉన్నారు. ఆ సమయంలో హుజూర్ (స) తమ ప్రాణ స్నేహితులు సిద్దీఖ్‌తో ఇలా అన్నారు. లా తహ్జన్ ఇన్న అల్లాహ మఅనా. ఈ పదాలు కూడ ఎంతో స్పష్టముగా హుజూర్ (స) నోటి ద్వారానే పలికినట్లుగా తెల్పుచున్నాయి. ఎందుకనగా ఈ పదాలు శబ్దాన్ని కోరుకుంటున్నాయి. సైగలతో పని కాదు. బయట శత్రువులు సలహాలు సంప్రదింపులు జరుపుకుంటున్నారు. లోపల నాయకులు, సేవకులు ఇరువురు సంభాషించుకుంటున్నారు. తమ మాటలను శత్రువులు వింటారనే ఆలోచనను కూడ లెక్కచేయలేదు. ఇదే అల్లాహ్ తాలాపై సంపూర్ణ విశ్వాసం మరియు దైవజ్ఞానంనకు నిదర్శనం. అల్లాహ్ తాలా వాగ్దానాలపై పూర్తినమ్మకం ఉన్నది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ధైర్యప్రదర్శనకు ఈ ఉదాహరణ ఒక్కటే చాలు. .. అబూకర్ సిద్దీఖ్ రజిధైర్య ప్రదర్శన కొరకు ఈ ఘటన కాకుండా మరొక ఘటన కూడ గలదు. "

మరల ఇలా తెల్పుచున్నారు. " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన సమయంల హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు ఖడ్గాన్ని చేత పట్టుకొని ఒకవేళ ఎవరైన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినారని పలికినచో నేను అతనిని హత్య చేస్తాను అని హెచ్చరించసాగారు. ఇలాంటి పరిస్థితులలో హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఎంతో ధైర్యంతో, వీరత్వంతో సంభాషించారు. ముందుగా వారు రజి నిలబడి ప్రసంగించారు. మా ముహమ్మదున్ ఇల్లా రసూలున్ ఖద్ ఖలత్ మిన్ ఖబ్‌లిహిర్రుసులు (ఆలే ఇమ్రాన్:145) అనగా ముహమ్మద్ (స) కూడ అల్లాహ్ తాలా యొక్క సందేశహరులు. హుజూర్ (స) కంటే ముందు ఉన్నటు వంటి ప్రవక్తలందరు గతించిపోయారు. అందరు మృతి చెందారు. అప్పుడు వారు తమ ఉద్రేకాన్ని తగ్గించుకున్నారు. ఆ తరువాత అరబ్ గ్రామీణా ప్రాంత ప్రజలు ధర్మభ్రష్టత్వంను అవలంభించారు. అలాంటి సున్నితమైన స్థితిని హజ్రత్ ఆయిషా సిద్దీఖా రజి ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. కొందరు అసత్య ప్రవక్తుత్వ ప్రకటన చేయు వారు పుట్టుకొచ్చారు. కొందరు నమాజ్‌లను చదవడం వదిలి వేశారు. ఇతర విధానాలను


**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

ఎంచుకున్నారు. అలాంటి పరిస్థితులలో, కష్టాల సమయంలో మా తండ్రిగారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖలీఫా మరియు ఉత్తరాధికారిగా నియమించబడ్డారు. మా తండ్రిగారిపై ఎన్ని కష్టాలు వచ్చిపడ్డాయనగా ఒకవేళ అవి పర్వతాలపై పడినచో అవి నాశనమైపోయేవి.

ఇప్పుడు శ్రద్ధగా ఆలోచించండి! కష్టాలు గుట్టలు గుట్టలుగా పడినాకూడ ధైర్యాన్ని, ఓర్పును వదలకుండా ఉండడం ఒక సాధారణ మానవుని నుండి అయ్యే పని కాదు. ఈ తటస్థత సత్యాన్ని కోరుకుంటుంది. దీనిని సిద్ధీఖ్ రజి గారే చూపించారు. మరెవ్వరికి కూడ ఈ ఆపదను తట్టుకునే సామర్థ్యం లేకుండెను. అనుచరులందరు ఆ సమయంలో ఉన్నారు. కాని ఎవ్వరు కూడ ఇది నా హక్కు అని ముందుకు రాలేదు. మంటలు అంటుకున్నాయి అని వారు అర్థం చేసుకున్నారు. కావున ఆ మంటలలో ఎవరు పడుదురు?. హజ్రత్ ఉమర్ రజి ఆ స్థితిలో తన హస్తమును ముందుకు చాపి హజ్రత్ అబూబకర్ రజి హస్తముపై బైఅత్ చేశారు. ఆ తరువాత ఒకరి తరువాత మరొకరు బైఅత్ చేశారు. ఈ సత్యవంతుడే ఆ విపత్తును అణిచివేశాడు. దుష్టులను నాశనం చేశాడు. ముసైల్మా వద్ద ఒక లక్షమంది సైనికులున్నారు. వారివి తుచ్చ కోరికలు. వారి తుచ్ఛ కోరికలను చూసిన జనం వారిలో వర్గంలో చేరిపోయేవారు. కాని అల్లాహ్ తాలా తన అస్థిత్వపు నిదర్శనాన్ని ఇచ్చాడు. కష్టాలన్నింటిని దూరం చేశాడు.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 374-379, ఎడిషన్ 1984)

మరల వారు (అ) మరొక చోట ఇలా అన్నారు. " ఎప్పటి వరకైతే ఒకరు అబూబకర్, ఉమర్ , ఉస్మాన్, అలీ రజియల్లాహు అన్‌హుం అజ్మయీన్‌ల జీవితాన్ని అనుసరించనంత వరకు వారు ముసల్మానులు, విశ్వాసులు కారు అనే విషయాన్ని నేను గ్రహించాను. వారు ప్రపంచాన్ని ప్రేమించేవారు కాదు, వారు తమ జీవితాలను దైవ మార్గంలో అంకితం చేశారు. "

(లెఖ్చర్ సియాల్కోట్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 294)

మరల ఇలా తెలిపారు: " అల్లాహ్ ప్రమాణం! సిద్ధీఖే అక్బర్ రజికు అల్లాహ్ తాలా వైపు నుండి ఎన్నో ప్రత్యేకింబడిన దుస్తువులను అనుగ్రహించబడిన మహోన్నతులు. " అనేక విశిష్టతలు వారికి అనుగ్రహించబడ్డాయి. " వారు ప్రత్యేకించ బడిన మహోన్నతులలో ఒకరని అల్లాహ్ తాలాయే స్వయముగా సాక్ష్యమిచ్చాడు. తన అస్థిత్వాన్ని వారి వైపు మరలించాడు. వారిని పొగిడాడు, విశిష్టతలను తెలిపాడు. వారిని గౌరవించాడు. ఆపై సూచన ప్రాయంగా వారు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి వీడుకోలును భరించలేకపోయారని తెలిపాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాకుండా ఇతర బంధువు మిత్రుల మరణంపై సహనంను పాటించారు. వారు తమ ప్రియనాయకునికి తమపై ప్రాధాన్యత నిచ్చుకున్నారు. వారి వైపు పరుగెత్తుకుంటూ వెళ్ళేవారు. ఆ తరువాత వారు అమ అభిష్టం మేరకు తమకు తాముగా మరణం నోటిలోకి దూరిపోయారు. ప్రతి మనోవాంచను తన మార్గం నుండి తప్పించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ తోటిప్రాయాణికుడిగా స్వాగతించారు. అందుకు వారు వెంటనే లబ్బైక్ అంటూ ముందుకు వచ్చారు. తమ జాతి ప్రజలు హజ్రత్ (ముహమ్మద్ ) సల్లల్లాహు అలైహి వసల్లంను వెలివేయడానికి ప్రయత్నించినప్పుడు మహోన్నతుడు, పవిత్రుడు, వైభవోపేతుడైన అల్లాహ్ యొక్క ప్రియ దైవ ప్రవక్త (స) వారి వద్దకు వచ్చారు. ఆపై ఇలా అన్నారు. ప్రస్థానం చేయమని అల్లాహ్ నన్ను ఆదేశించాడు. కావున నీవు కూడ నాతో పాటు ప్రస్థానం చేయుదువు. మనం ఒకటిగా ఈ నగరం నుండి బయలు దేరుదాం అని అన్నారు. ఇలాంటి క్లిష్టమైన సమయంల అల్లాహ్ తాలా వారిని ముస్తఫా (స) గారికి తోటి ప్రయాణిన్ని చేశాడు. అందుకు హజ్రత్ సిద్ధీఖే రజి అల్‌హందులిల్లాహ్ అని పఠించారు. వారు ముందు నుండే పీడిత దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)కు సహాయంను అందించుటకు అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. చివరికి పరిస్థితులు హద్దులు దాటినప్పుడు వారు రజి పూర్తి బాధ్యతతో, వెంబడిస్తారు అనే భయం లేకుండా బాధలో, దు:ఖంలో హుజూర్ (స)కు తోడుగా నిలిచారు. హంతకుల హత్యోంధాంతంనకు కూడ భయపడలేదు. కావున వారి ప్రాధాన్యత స్పష్టమైన ఆదేశం మరియు స్పష్టమైన అధికారం ద్వారా తెలిసివచ్చింది.. వారి మహోన్నతం ఖచ్చితమైన ఆధారాల ద్వారా స్పష్టమైనది. వారి సత్యత సూర్యుని కిరణాల వలే వెదజల్లాయి. వారు ప్రళయ దినపు బహుమతులను ఇష్టపడ్డారు. ప్రాపంచిక భోగభాగ్యాలన్నింటిని వదిలి వేశారు. మరెవ్వరు కూడ వారి రజికు ఉన్నటు వంటి ప్రాధాన్యతల వరకు చేరుకోలేదు."

మరల ఇలా తెలిపారు. "ఖిలాఫత్ పరంపర ప్రారంభించుటకు వారినే ఎందుకు ముందుగా ఎన్నుకున్నారు? ఇందులో అమితదయాళువైన అల్లాహ్ ఆంతర్యమేమిటి? అని ఎవరైన ప్రశ్నించదలచినచో, ఇక్కడ తెలుసుకోవలసిన విషయ మేమనగా, హజ్రత్ సిద్ధీఖే అక్బర్ రజియల్లాహ్ అన్‌హు ఒక ముస్లిమేతర సమాజం నుండి ఎంతో పవిత్రమైన మనస్థత్వంతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించారు. అది కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా ఉన్న సమయంలో మరియు వ్యతిరేకత తీవ్రంగా ఉన్న సమయంలో వారు రజి విశ్వసించారు. మొత్తానికి హజ్రత్ సిద్ధీఖే అక్బర్ రజి ఇలా విశ్వసించిన తరువాత చాలా రకాలుగా అవమానాలను, హేళనలను, బాధలను అనుభవిస్తూ, జాతి ప్రజల, కుటుంబీకుల, తెగల, మిత్రుల, సోదర సోదరీమణుల దూషణలను భరించారు. కరుణామయుడైన అల్లాహ్ మార్గంలో వారిని బాధించడం జరిగింది. ఏ విధముగానైతే జిన్నాతుల మరియు మానవుల నాయకులైన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను మక్కా నుండి వెడలగొట్టారో అదే విధముగా వీరిని కూడ మక్కా నుండి వెడలగొట్టారు. వారురజి శత్రువుల నుండి అనేక రకాల ఇబ్బంధులను మరియు తమ ప్రియమైన మిత్రుల నుండి దూషణలను, శాపనార్ధనలను ఎదుర్కొన్నారు. వారు దైవ మార్గంలో తమ ప్రాణాలు, ధనమును అర్పిస్తూ జిహాద్ చేశారు. వారు భోగభాగ్యవంతమైన జీవితంను జీవించినప్పటికి విశ్వసించిన తరువాత సాధారణ ప్రజల వలే జీవించసాగారు. వారు దైవ మార్గంలో (తమ జన్మస్థలం నుండి) వెడలగొట్టబడ్డారు. వారు అల్లాహ్ మార్గంలో బాధించబడ్డారు. వారు దైవ మార్గలో తమ సంపదతో జిహాద్ చేశారు. సంపద, గౌరవం కల్గియున్నాకూడ ఫకీరుల వలే, నిరాధారుల వలే జీవితాన్ని గడిపారు. వీటినన్నింటిని అల్లాహ్ తాలా చూశాడు. అందుకే వారు అనుభవించిన కష్టాలన్నింటికి ఉత్తమ ప్రతిఫలమును ఇవ్వాలను కున్నాడు. వారి చేతి నుండి జారిపోయిన వాటికి ఉత్తమ ప్రతిఫలమును అందించాలని, అల్లాహ్ ప్రీతిని పొందుటకు వారు ఏ ఏ సమస్యలను ఎదుర్కొన్నారో వాటికి ప్రతిఫలంను అందించాలని చూశాడు. మేలు చేయువారిని అల్లాహ్ ఎన్నడువృధా కానివ్వడు. కావున వారి సంరక్షకుడైన అల్లాహ్‌యే వారిని ఖలీఫాగా నియమించాడు. వారి కొరకు వారి కీర్తిని పెంచాడు. వారి మనస్సుకు ప్రశాంతతను చేకూర్చినాడు. తన దయాను గ్రహాలతో గౌరవాన్ని పెంచాడు. వారిని అమీరుల్ మోమినీన్‌గా ప్రకటించాడు. " (సిర్రుల్ ఖిలాఫా, (అనువాదం) పుట 63-66)

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " హజ్రత్ సిద్ధీఖే అక్బర్ రజియల్లాహ్ తాలా అన్‌హు మరియు హజ్రత్ ఫారూఖ్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు మరియు హజ్రత్ జున్నూరైన్ రజియల్లాహ్ తాలా అన్‌హు మరియు హజ్రత్ అలీ ముర్తజా రజియల్లాహ్ తాలా అన్‌హు వీరందరు ఖచ్చితముగా ధర్మమును కాపాడువారే అనే అభిమతాన్ని తప్పకుండా కల్గియుండవలెను. "

అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇస్లాంకు రెండవ ఆధమ్ లాంటి వారు. అదే విధముగా హజ్రత్ ఉమర్ ఫారూఖ్ మరియు హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహ్ అన్‌హుమాలు ఒకవేళ ధర్మమును కాపాడువారుకానిచో నేడు ఖుర్‌ఆన్

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671)

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

**అహ్‌దీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

షరీఫ్‌లోని ఏ ఒక్కసూక్తినైన ఇది అల్లాహ్ తాలా వైపు నుండి అవతరించింది అని నిరూపించుటకు మనకు కష్టతరమయ్యేది. "(మక్తూబే అహ్మద్, సంపుటి 2, పుట 151, లేఖ సంఖ్య 2, లేఖ హజ్రత్ ఖాన్ సాహెబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గారు రజి)

హజ్రత్ అబూబకర్ రజి ఇస్లాం కొరకు రెండవ ఆదమ్ లాంటి వారు. ఆ కాలంలో కూడ ముసైల్మా తుచ్ఛ కోరికల ప్రేరణతో ప్రజలను ఏకం చేశాడు. అలాంటి సమయంలో హజ్రత్ అబూబకర్ రజి ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు. కావున ఎన్ని కష్టాలను ఎదుర్కొవలసి వచ్చిందో మానవులు అంచనా కూడ వేయవచ్చును. ఒకవేళ వారికి గుండే ధైర్యమే లేనిచో, హజ్రత్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వంటి విశ్వాసం వారి రజి విశ్వాసం కానిచో చాలా సమస్యలను ఎదుర్కొవలసి వచ్చేది. భయాందోళనకు గురయ్యేవారు. కాని సిద్దీఖ్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారికి ప్రతిచాయగా నిలిచారు. " ప్రతిచాయగా నిలిచారు. ఎలా వారి నీడ ఉండేదో అలా వారు రజి ఉండేవారు. "హుజూర్ (స) గారి సుగుణాల ప్రభావం వారిపై పడింది. మనస్సు తేజస్సుతో నిండియున్నది. అందుకే వారు ధైర్యాన్ని ప్రదర్శించారు. స్థిరత్వంను ప్రదర్శించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఇలాంటి ఉదాహరణ లభించడం అసాధ్యం. వారి జీవితమే ఇస్లామీయ జీవితం. ఈ అంశంను గూర్చి అంత పెద్దగా చర్చించవలసిన అవసరమే లేదు. ఆ కాలపు పరిస్థితులను చదవండి. ఆ తరువాత ఇస్లాం కొరకు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు అందించిన సేవలను చూసి అంచన వేయండి. అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇస్లాం కొరకు రెండవ ఆదమ్ వంటి వారని నేను సత్యాన్ని పలుకుతున్నాను. ఒకవేళ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత అబూబకర్ రజి గారి ఉనికియే లేనిచో ఇస్లాం కూడ ఉండేది కాదని నేను ఖచ్చితముగా చెప్పగలను. అబూబకర్ సిద్దీఖ్ రజి గారు చాలా ఉపకారం చేశారు. వారు ఇస్లాంను పునరుద్దరించారు. తమ విశ్వాస పటిష్టతతో ద్రోహులందరిని శిక్షించారు. శాంతిభద్రతలను నెలకొలిపారు. అది కూడ అల్లాహ్ తాలా తెల్పిన విధముగానే, నిజమైన ఖలీఫా ద్వారా నేను శాంతిని సుస్థిరపరుస్తాను అని వాగ్దానం చేశాడు. ఈ భవిష్యవాణి హజ్రత్ సిద్దీఖ్ రజి ఖిలాఫత్ ద్వారా పూర్తి గావించబడింది. ఆకాశం మరియు భూమి ఆచరణాత్మకముగా సాక్ష్యాన్నిచ్చాయి. ఇది సిద్దీఖ్‌యొక్క ప్రశంస. అందులో సత్యత సంపూర్ణ స్థాయికి చేరి ఉండవలెను. దృష్యాలతో అనేక సమస్యలు ఇట్టే పరిష్కారించబడుతాయి. "

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 380-381, ఎడిషన్ 1984)

మరల వారు (అ) ఇలా తెలిపారు: " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత వేలాది మంది ధర్మభ్రష్టత్వను అవలంభించారు. నిజానికి హుజూర్ (స) కాలంలోనే ధర్మశాస్త్రము సంపూర్ణమైనది. ఆ ధర్మభ్రష్టత్వం ఏ స్థాయికి చేరిందనగా కేవలం రెండే రెండు మస్జిద్‌లలో నమాజ్ సల్పుచుండేవారు. మిగిలిన మస్జిద్‌లలో నమాజ్‌యే సల్పేవారు కాదు. వీరు ఎలాంటి ప్రజలు అనగా వీరిని గూర్చి అల్లాహ్ తాలా ఖుల్ లం తూమినూ వలాకిన్ ఖూలూ అస్లమ్‌నా (హుజ్‌రాత్:15) కాని అల్లాహ్ తాలా హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హు ద్వారా మరల ఇస్లాంను సుస్థిరపరిచారు. అలా వారు రెండవ ఆధమ్‌గా నిలిచారు.

నా దృష్టిలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఈ (ముస్లిం) సమాజంపై హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హ్‌యే ఎక్కువ ఉపకారం చేశారు. ఎందుకనగా వారి కాలంలో నలుగురు అసత్య ప్రవక్తుత్వ ప్రకటన చేశారు. ముసైల్మాతో ఒక లక్ష మంది సైనికులున్నారు. వారి ప్రవక్త వారి మధ్యలో నుండి వెళ్ళిపోయారు. కాని అలాంటి సంక్లిష్ట పరిస్థితులలో కూడ ఇస్లాం తన కేంద్రంలో సుస్థిరముగా ఉన్నది. హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హ్‌కు అన్ని తయారు చేసిన స్థితిలో లభించినది. ఆ తరువాత వారు దానిని వ్యాపింపజేశారు. వారి కాలంలో అరబ్ సరిహద్దుల నుండి ఇస్లాం బయటికి వచ్చి సిరియా మరియు రోమన్ సామ్రాజ్యాల వరకు విస్తరించింది. ఈ దేశాలు ముసల్మానుల ఆధీనంలోకి వచ్చాయి. హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హు ఎదుర్కొన్న కష్టాలను మరెవ్వరు కూడ ఎదుర్కొనలేదు. హజ్రత్ ఉమర్ రజి చూడలేదు, హజ్రత్ ఉస్మాన్ రజి చూడలేదు, హజ్రత్ అలీ రజి చూడలేదు. "

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 277-278, ఎడిషన్ 1984)

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. " ఎవరైతే అల్లాహ్ తాలా కొరకు అన్ని రకాల అవమానాలను ఓర్చుకుంటారో చివరికి వారే గౌరవాన్ని, పేరు ప్రతిష్టలను పొందుతారు. ఒక అబూబకర్ రజిను చూడండి! వారు అందరి కంటే ముందు అవమానాలను స్వీకరించారు. ఫలితముగా అందరి కంటే ముందుగా ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు. "(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 41, ఎడిషన్ 1984)

మరల ఇలా తెలిపారు: " అల్లాహ్ మార్గంలో హత్యచేయబడువారి, అంతమొందించబడువారి ఉదాహరణలు, దృశ్యాలు ప్రపంచంలో తక్కువగా కనిపిస్తున్నాయా?. వారు సజీవులుగా ఉన్నారనడానికి ఈ భూమండలపు అణువణువున వారి ఆధారాలు లభిస్తాయి. హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హునే చూడండి. అందరి కంటే ఎక్కువగా అల్లాహ్ తాలా మార్గంలో నాశనం చేయబడ్డారు. ప్రతిఫలముగా అందరి కంటే ఎక్కువగా పొందారు కూడ. కావున ఇస్లాం చరిత్రలో ప్రప్రథమ ఖలీఫా హజ్రత్ అబూబకర్ రజి గారే ఎన్నుకోబడ్డారు. " మరల ఇలా తెలిపారు. " మేము దైవ మార్గంలో తమను తాము అర్పించుకొని మమ్ములను మేము నాశనం చేసుకోవాలా? అని చాలా మంది భావిస్తుంటారు. కాని ఇది వారి మూర్ఖత్వం. ఎవరు కూడ నాశనం కాలేదు. హజ్రత్ అబూబకర్ రజిను చూడండి! వారు అన్నింటిని వదిలి వేశారు. ప్రతిఫలముగా వారు అందరి కంటే ముందుగానే అధికారంను చేబట్టారు. "


(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 19, అనుబంధం. ఎడిషన్ 1984)

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. " ఈ ఆధారం కొరకు విశ్లేషణల విషయానికి వచ్చినచో ఓ విజ్ఞానవంతులారా! ఓ ప్రముఖులారా! నిశ్చయముగా తెలుసుకోండి. అల్లాహ్ తాలా ముసల్మానులందరితో పురుషులతో, స్త్రీలతో ఈ సూక్తులలో వాగ్దానం చేశాడు. అతడు తన కరుణను మరియు దయానుగ్రహాలను విశ్వాసులలో కొందరిని తప్పకుండా ఖలీఫాగా చేయును. "ఇస్తఖ్లాఫ్ సూక్తిని గూర్చి ఇక్కడ తెల్పడం జరుగుతుంది. " వారి భయాందోళన స్థితిని తప్పకుండా శాంతియుత స్థితిగా మారుస్తాను. ఈ విషయంను సంపూర్ణ మరియు పరిపూర్ణ స్థాయిలో హజ్రత్ సిద్దీఖే (అక్బర్ ) రజి గారి ఖిలాఫత్ కాలంలో మనం చూడవచ్చును. ఎందుకనగా పరిశోధకుల దృష్టి నుండి ఈ అంశం దాగియుండలేదు. అనగా వారి ఖిలాఫత్ కాలం భయాందోళనలతో నిండియున్న కాలం. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత ఇస్లాం మరియు ముసల్మానులపై కష్టాలు కుప్పకప్పలుగా వచ్చిపడ్డాయి." మరల ఇలా తెలిపారు. " చాలా మంది దాంభికులు ధర్మభ్రష్టత్వంను ఎంచుకున్నారు. ధర్మభ్రష్టుల మాటలు హద్దులు మీరసాగాయి. మోసకారుల ఒక వర్గం ప్రవక్తుత్వ ప్రకటనకు కూడ పాల్పడింది. చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలలో అధికులు వారి చెంతకు చేరినారు. ఈ క్రమంలోనే ముసైల్మా కజ్జాబ్ వద్ద సుమారు ఒక లక్షకుపైబడిన మూర్ఖులు, తిరుగుబోతులు సైన్యంగా ఏకమైయ్యారు. అల్లరులు ఒక్కసారిగా ఎగిసిపడ్డాయి. కష్టాలు ఎదురైనాయి. ఆపదలు నలువైపుల నుండి అలుముకున్నాయి. విశ్వాసులపై ఒక భయంకరమైన భూకంపం వచ్చిపడింది. ఆ సమయంలో ప్రజలందరు పరీక్షించబడ్డారు. భయంకరమైన, ప్రాణాలు తేలిపోవు విధమైన పరిస్థితులు నెలకొన్నాయి. విశ్వాసులు ఎంతటి నిస్సహాయ స్థితిలో ఉన్నారనగా వారి గుండెలలో అగ్ని రగులుకున్నది. లేదా కత్తితో వారిని కోసినట్లు

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్లి ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

ఉన్నది. కొన్ని సార్లు వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం లేనిలోటు కారణంగా తలెత్తుతున్న ఆ అల్లరులను, ఉద్రిక్తతలను చూసి వారు అందులో కాలిపోతున్నట్లు భావించి ఏడ్చేవారు. శాంతియుత వాతవరణం పేరుకూడ లేకుండెను. అల్లరి మూకలు పెంటపై మొలకెత్తిన పచ్చధనం వలే వ్యాపించిపోయారు. విశ్వాసుల భయం, ఆందోళన రెట్టింపు కాసాగింది. గుండెలు భయంతో, ఆభద్రత భావంతో కంపించసాగాయి. ఇలాంటి (క్లిష్ట) పరిస్థితులలో (హజ్రత్ ) అబూబకర్ రజియల్లాహ్ అన్‌హ్ నాయకునిగా, (హజ్రత్) ఖాతమున్నబియ్యీన్ (స) గారి ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు. దాంబికులు, అవిశ్వాసులు, ధర్మభ్రష్టులు, వారి వ్యవహారాలు, విధానాలు, పద్దతులను చూసి వారు రజి వాటి వలన చింతించసాగారు, ఆలోచనలో పడిపోయారు. వర్షాకాలపు వర్షం వలే వారు ఏడ్చేవారు. వారి కన్నుల నుండి కన్నీరు ఒక చెలిమలా కారిపోతుండేది. వారు (రజియల్లాహ్ అన్‌హు) (తమ) అల్లాహ్‌తో ఇస్లాం మరియు ముసల్మానుల శ్రేయస్సు కొరకు దుఆలు చేసేవారు. ....... చివరికి అల్లాహ్ తాలా సహాయం చేరుకున్నది. అసత్య ప్రవక్తలు హత్య చేయబడ్డారు, ధర్మభ్రష్టుల నాశనమైపోయారు. అల్లరులు, అలజడులు దూరం చేయబడ్డాయి. సమస్యలు సమసిపోయాయి. వ్యవహారాలు చక్కబడ్డాయి. ఖిలాఫత్ వ్యవస్థ పటిష్టమైనది. అల్లాహ్ తాలా విశ్వాసులను ఆపదల నుండి కాపాడినాడు. వారి భయాందోళనలు దూరమై శాంతియుత వాతవరణం నెలకొన్నది. వారి కోసం ధర్మం పటిష్టం చేయబడింది. ఒక ప్రపంచాన్ని సత్యంపై నిలబెట్టారు. దుష్టుల ముఖాలు నల్లబారిపోయాయి. అల్లాహ్ తాలా తన వాగ్దానంను పూర్తి చేశాడు. తన దాసుడు (హజ్రత్ అబూబకర్ ) సిద్ధీఖ్ రజికు సహాయంను అందించాడు. దుష్టుల నాయకులను, విగ్రహాలను నాశనం మరియు నామరూపాలు లేకుండా చేశాడు. అవిశ్వాసుల హృధయాలలో ఎంతటి భయాందోళనలను కల్పించాడనగా వారు చనిపోయినట్లుగా అయ్యారు. (చివరికి) వారు ప్రాయశ్చిత్తంతో క్షమాపణలు కోరారు. ఇదే దేవుని ఆగ్రహపు జ్వాలల వాగ్దానం. అతడు సత్యవంతులందరి కంటే సత్యవంతుడు. కావున ఆలోచించి చూడండి! ఏ విధముగా ఖిలాఫత్ వాగ్దానం పూర్తి వైభవంగా, సంకేత పూర్వకముగా (హజ్రత్ అబూబకర్) సిద్ధీఖ్ రజి గారి ఉనికిలో పూర్తి గావించబడిందో చూడండి!.

మరల ఇలా తెలిపారు: "......... వారు ఖలీఫాగా ఉన్నప్పుడు ముసల్మానుల స్థితి ఎలా ఉన్నదో? ఆలోచించి చూడండి!. రకరకాల సమస్యల వలన ఇస్లాం మంటలో కాలిపోయిన వ్యక్తి వలే (చాలా ధీన స్థితిలో ) ఉన్నది. ఆ తరువాత అల్లాహ్ తాలా ఇస్లాంకు తన పూర్వవైభవాన్ని తిరిగి ఇచ్చాడు. దానిని ఒక పెద్ద ఆగాధం నుండి భయటికి తీశాడు. అసత్య ప్రవక్తుత్వ ప్రకటన దారులను ధారుణమైన శిక్షలతో హతమార్చారు. ధర్మభ్రష్టులు జంతువుల వలే నాశనమైపోయారు. "

వారు (అ) ఇలా తెలిపారు. " అల్లాహ్ తాలా విశ్వాసులను మృతులుగా ఉన్నటు వంటి స్థితినుండి బయటికి తీసుకవచ్చి వారికి శాంతిని అందించాడు. ఈ కష్టం దూరం కాగానే విశ్వాసులు ఆనందించసాగారు. (హజ్రత్ అబూబకర్) సిద్ధీఖ్ రజి కు శుభాకాంక్షలు తెలిపారు. అభినందనలు తెల్పుతూ వారిని ఆలింగనం చేసుకునేవారు. ... విశ్వాసులు వారిని ఒక శుభప్రదమైన మహోన్నతునిగా, ప్రవక్తల వలే దైవసహాయంను పొందువారిగా భావించసాగారు. ఇవన్నియు (హజ్రత్ అబూబకర్) సిద్ధీఖ్ రజి గారి సత్యత మరియు గట్టి నమ్మకం వలనే సాధ్యమైనాయి. " (సిర్రుల్ ఖిలాఫా, (అనువాదం) పుట 47-51)

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత ఇస్లాం ఏ స్థితిలో ఉన్నదో చూడండి. వాటిలో హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి గారి విశిష్టతలను గూర్చి చర్చించుతూ మరల ఇలా తెలిపారు. " వారు రజి ప్రవక్త కాకున్నను వారి రజిలో ప్రవక్తల శక్తిసామర్థ్యములు ఉన్నాయి.

వారి (రజి) గారి సత్యత వలనే ఇస్లాం బృంధావనం మరల తన పూర్వ వైభవంను తిరిగి సాధించుకోగల్గింది. భాణాల గాయాల తరువాత అందముగా, ఆకర్షణీయముగా మారింది. దాని తీయ్యని రకరకాల ఫలములు వెలువడసాగాయి. వాటి కొమ్మలు దుమ్ముదూళిల నుండి శుభ్రం చేయబడినవి. అంతకు ముందు దాని పరిస్థితి చచ్చిపోయిన దాని వలే యుండెను. దాని స్థితిపై ఏడ్చేవారు. (దాని స్థితి) కరువు కాటకాలను పోలియున్నది. సమస్యలకు గురైనట్లుగా యున్నది. బలిచ్చిన జంతువు మాంసంను ముక్కలు ముక్కలు చేసినట్లుగా ఉండెను. (దాని స్థితి) రకరకాల ఇబ్బందులను ఎదుర్కొను వారివలే, తీవ్ర వేసవికాలంలోని మధ్యాహ్న సమయంలో కాల్చునట్టి సెగలవలే ఉండెను. కాని అల్లాహ్ తాలా ఆ సమస్యలన్నింటిని దూరం చేసి మోక్షాన్ని ప్రసాదించాడు. అన్ని రకాల ఆపదల నుండి దానికి స్వతంత్ర్యాన్ని కల్పించాడు. చిత్రవిచిత్రమైన సహాయ సహకారాలతో ఇస్లాంకు సహాయంను అందించాడు. ఫలితముగా ఇస్లాం తన ఎండమావి తరువాత చక్రవర్తుల ఇమాంగా, సామాన్య ప్రజల నాయకునిగా నిలిచింది. దాంభికులు నోళ్ళు కట్టివేయబడ్డాయి. విశ్వాసుల ముఖాలు కళకళలాడసాగాయి. ప్రతి ఒక్కరు తన సంరక్షకుడిని స్తుతించసాగారు. సిద్ధీఖే (అక్బర్ రజి) గారికి కృతజ్ఞతలు తెల్పసాగారు. "

(సిర్రుల్ ఖిలాఫా, (అనువాదం) పుట 52)

మరల వారు (అ) ఇలా తెలిపారు: "హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి ఇస్లాంను దుష్టుల చేతిలో కూల్చబడతున్న గోడవలె పొందారు. అప్పుడు అల్లాహ్ తాలా వారి చేతుల ద్వారా దానిని ఒకపటిష్టమైన కోటగోడలాగా మార్చాడు. దాని గోడలు ఇనుముతో చేసినట్లుగా, అందులో బానిసల వంటి వినయవిధేయతతో కూడిన సైన్యం ఉన్నది. కావున ఆలోచించి చూడండి. ఎవరైన ఇందులో ఇంకా అనుమానిస్తున్నారా?. లేనిచో అందుకు ఉదాహరణను ఇతర వర్గాల నుండి ప్రవేశ పెట్టగలరా?. (సిర్రుల్ ఖిలాఫా, (అనువాదం) పుట 54)

మరల వారు (అ) ఇలా తెలిపారు. "వారు రజియల్లాహ్ అన్‌హ్ గారు సంపూర్ణ దైవజ్ఞానాన్ని కల్గియున్న దైవాంశసంభోదితులు. ఎంతో సుతిమెత్తని స్వభావం గలవారు, చాలా దయాగల మనస్థత్వం గలవారు, సాధారణమైన, సామాన్యమైన విధానంలో జీవితాన్ని గడిపేవారు. చాలా క్షమాగుణం కల్గినవారు. దయా మరియు కరుణలకు వారు నిండు ప్రతిరూపం.

వారు రజి తమ నోసటి తేజస్సుతో గుర్తించబడేవారు. వారికి హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంతో చాలా గాఢమైన సంబంధం ఉండేది. వారి ఆత్మ సర్వోన్నతులైన (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి ఆత్మతో అనుసంధానించబడింది. ఏ తేజస్సు తమ ప్రియమైన నాయకులు, అల్లాహ్ అత్యున్నత ప్రియమైన దాసున్ని కప్పిపుచ్చినదో ఆ తేజస్సుయే వారి రజిను కూడ కప్పిపుచ్చింది. వారు రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి తేజస్సు యొక్క ఆత్మాభిమానపు నీడలో, హుజూర్ (స) గారి వైభవోపేతమైన అనుగ్రహం క్రింది దాక్కున్నారు. ఖుర్‌ఆన్ అవగాహన, ప్రవక్తల నాయకులు, మానవజాతికే తలమానికం అయినా మహోన్నతుని (స) ప్రేమలో వారు ఇతరుల కంటే ఎంతో ప్రత్యేకత కల్గినవారు. వారిపై పరలోక జీవితం, దైవగోప్యతలు బహిర్గతం కాగానే వారు అన్ని రకాల ప్రాపంచికతతో కూడ అనుబంధాలను త్రెంచుకున్నారు. శారీరక సంబంధాలను ప్రక్కకు పెట్టారు. వారు రజి తమ ప్రియమైన నాయకుని రూపంలోకి పరివర్తనం చెందారు. ఏకేశ్వరుడైన అల్లాహ్‌ను పొందడానికి అన్ని రకాల కోరికలను విడనాడారు. అన్ని రకాల శారీరక చెడుతత్వాల నుండి వారి మనస్సు పవిత్రముగా మారిపోయింది. స్వచ్ఛమైన అల్లాహ్ సుగుణాలను అలవర్చుకున్నారు. సకల లోకాల సంరక్షకుని ప్రీతిని పొందుటకు లీనమైపోయారు. నిజమైన భక్తిపారవశ్యంలు వారి నరనరాలలో ఇమిడిపోయి, మనస్సులో చాలా గాఢముగా నాటుకపోయి, ఉనికిలోని అణువణు విస్తరించిపోయింది. వారి వాక్కులు, కర్మలు, సమావేశాలు, వ్యవహారాలలో కూడ అట్టి భక్తి తేజస్సు కనిపించసాగాయి. ఫలితముగా వారు సత్యవంతులు అనే పేరుతో పిలువబడసాగారు. వారికి ఎంతో వేగంగా నూతనమైన మరియు నిగూఢమైన విద్యను అందరి కన్న ఉత్తముగా అనుగ్రహించు ఉత్తముడైన అల్లాహ్ వైపు నుండి వారికి లభించినది. సత్యత వారి పేరుగాంచిన నైపుణ్యం, మరియు స్వాభావిక లక్షణం. ఈ సత్యతకు చెందిన సంకేతాలు, తేజస్సులు వారిలో, వారి మాటలలో, వారి నడవడికలో, వారి చేష్టలలో, వారి మౌనాలలో వారి శ్వాసలలో, మనస్సులో నుండి బహిర్గతం కాసాగింది. వారు భూమ్యాకాశముల సంరక్షకుడైన అల్లాహ్ ద్వారా అనుగ్రహింపబడిన వారి వర్గంలో చేర్చబడ్డారు. వారు రజి ప్రవక్తుత్వ గ్రంథానికి ఒక స్పష్టమైన ప్రతిగా నిలిచారు. వారు రజి ప్రత్యేకతలకు విభాగాలుగా, వీరులకు ఇమాంగా నిలిచారు. అదే విధముగా ప్రవక్తుత్వ అదృష్టాన్ని కల్గియున్న ప్రజలలో కూడ వారు ఒకరు. "

మరల ఇలా తెలిపారు. "నీవు మా ఈ వాక్కులను ఏ విధముగాను గొప్పలుగా భావించకుము. సున్నితమైనవిగా, చూసిచూడని విధమైనవిగా భావించకుము. అభిమానపు చెలిమవలన వెలువడినవిగా భావించకుము. నిజానికి ఇవి వాస్తవాలు.

అల్లాహ్ సన్నిధి నుండే నాపై ఇవి బహిర్గతమైనాయి. వారు రజియల్లాహ్ అన్‌హు సకలచరాచరాల సంరక్షకుడినే పూర్తిగా నమ్ముకున్నారు. ప్రాపంచిక సాధానల వైపు దృష్టి సారించలేదు. అన్ని గౌరవ విధానాలలో మన సందేశహరులు, నాయకులు సల్లల్లాహు అలైహి వసల్లం గారికి ప్రతిరూపంగా నిలిచారు. వారికి హజ్రత్ సర్వోన్నతులు (స) గారితో ఒక విడదీయరాని అనుబంధం ఉన్నది. ఈ కారణం చేతనే అన్యులు చాలా కాలం సాన్నిహిత్యం చేసిన పొందలేని హుజూర్ (స) అనుగ్రహాలను వారు క్షణంలోనే పొందారు. అనుగ్రహాలు ఇతరులవైపు కేవలం అనుకరించబడడం వలనే ప్రవహిస్తాయి. ఈ విశ్వంలో ఈ విధముగానే అల్లాహ్ సాంప్రదాయం కొనసాగుచున్నది. కావున ఏ వ్యక్తికైతే ప్రమాణికంగా దైవజనులు, పరిశుద్ధులను పోలిన కొద్ది పోలికలను కూడ అనుగ్రహించబడలేదో వారే దురదృష్టవంతులు. ......... ఎవరైతే అల్లాహ్ ప్రియనేస్తం అలవాట్లను, అభిరుచులను అలవర్చుకుంటారో వారే సంపూర్ణమైన మరియు పరిపూర్ణమైన అదృష్టవంతులు. ఎంతగా అనగా పదాల దృష్ట్యా, వాక్యముల దృష్ట్యా, అన్ని విధి విధానాల దృష్ట్యా హుజూర్ (స)ను పోలినట్లుగా ఉండవలెను. దురదృష్ట వంతులు ఈ మహత్యమును అర్థం చేసుకోలేక పోతున్నారు. ఏ విధముగానైతే ఒక పుట్టు గ్రుడ్డివాడు రంగులను, రూపులను చూడలేక పోతుంటాడో అదే విధముగా ఒక దురదృష్టవంతున్ని భాగ్యంలో దేవుని ఉక్రోశం, ప్రకోపం తప్ప మరేమి ఉండవు. ఎందుకనగా అతని మనస్థత్వం కరుణామయుని సంకేతాలను చూడలేదు. ఆకర్షణ, అభిమానపుల సుగంధ పరిమళాల వాసనను చూడలేదు. స్వచ్ఛత, స్వాభిమానం, ప్రేమా, విశాలహృదయం, మంచితనం వంటివాటిని ఏమాత్రం ఎరుగవు. ఎందుకనగా వారి మనస్థత్వం అంధాకారంతో నిండియున్నది. " అనగా అంధుని మనస్థత్వం. "అలాంటప్పుడు వారిలో శుభములతో కూడిన వెలుగులు ఎలా అంతర్లీనం కాగలవు?. ఒక విధముగా చెప్పదలచినచో దురదృష్టవంతుని మనస్థత్వం ఈదురు గాలులతో కూడిన ఒక తూఫాన్ యొక్క అలల వలే ఎగిరిపడుతూ ఉంటుంది. అతని మనోభావాలు సత్యం, వాస్తవాలను గ్రహించలేక పోతుంటాయి. అందుకే వారు అదృష్టవంతుల వలే దైవజ్ఞానంను పొందాలనే ఆసక్తితో సత్యం వైపు అడుగులు వేయరు. కాని సిద్దీఖ్ జన్మ మాత్రం అనుగ్రహపు మూలాలవైపు మరలుచూ కరుణామయులైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వైపు ఆకర్షింపబడు రూపంలో జరిగింది. వారు ప్రవక్తుత్వ లక్షణాలను ఇతర మానవులకంటే అధికముగా బహిర్గతంచేయుటకు ఎక్కువ అర్హతను కల్గియున్నారు. హజ్రత్ సర్వమానవాళికే శ్రేష్ఠులైన సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖలీఫాగా ఎన్నుకోబడుటకు ప్రప్రథములు. వారు తమ నాయకున్ని సంపూర్ణ రీతిలో మరియు పరిపూర్ణ నడవడికలో అనుసరించుటకు అర్హులు. అంతేగాకా వారు ఇతర సుగుణాలు మరియు లక్షణాలు, అలవాట్లు, అభిరుచులు అలవర్చు కోవడంలో మరియు శారీరక భూమండలపు అనుబంధాలను వీడుటలో హుజూర్ (స) గారికి సంపూర్ణ ప్రతీకగా నిలిచారు. ఖడ్గాలు, భర్ఛీలు బలంతో కూడ వారిని విడదీయలేము. వారు రజి ఈ స్థితిలోనే ఎల్లప్పుడు కొనసాగేవారు. కష్టాలు, భయాందోళనల స్థితిగతులు, అదే విధముగా దూషణలు మరియు అవమానాలు వంటివాటిలో ఏవియును వారిని అభద్రత భావానికి గురి చేయలేదు. వారి ఆత్మలో సత్యత, స్వచ్ఛత, నిలకడ, ధార్మికత వంటి వాటి ప్రమేయాలు గలవు. ప్రపంచం మొత్తం ధర్మభ్రష్టత్వమును అవలంభించిన కూడ వారు రజి వారినిగూర్చి చింతించే వారు కాదు. వెనుకడుగే వేసేవారుకాదు. నిజానికి ఎల్లప్పుడు తమ పాదాన్ని ముందుకే వేసేవారు. " (సిర్రుల్ ఖిలాఫా (అనువాదం) పుట 101-105)

వీరు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారు. వీరే అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రేమలో తమను తాము అర్పించుకున్నారు. బద్రీ అనుచరుల ప్రస్తావనలో వీరిది చివరి ప్రస్తావన. నేటి వరకు కొనసాగింది. ఈ రోజుతో ముగిసింది. బహుశా కొంత మంది అనుచరుల ప్రస్తావనలో కొన్ని వివరాలు తరువాత సమకూర్చినారు. సమయం దొరికినప్పుడు నేను వాటిని ప్రస్తావించుతాను. లేనిచో బద్రీ అనుచరుల అంశాలను ప్రచురించుతున్నప్పుడు ఆయా అనుచరులు వివరాలను పొందుపర్చడం జరుగుతుంది.

అల్లాహ్ తాలా మనందరికి అనుచరుల అడుగుజాడలో నడుచుకునే భాగ్యాన్ని కల్పించుగాకా! నలువైపులా నక్షత్రాల వలే వీరు మనకు దిశానిర్దేశం చేస్తుంటారు. వారు స్థాపించినటు వంటి ప్రామాణికాన్ని మనం కూడ స్థాపించుటకు ప్రయత్నించ వలెను. సమాప్తం.

## హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) జీవిత చరిత్ర
## (మానవ విలువల స్థాపన వెలుగులో)

(గత సంచిక తరువాత మరియు చివరి భాగం)

ఈ శాంతి సందేశాన్నితీసుకునే మన ప్రియమైన ఇమామ్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్, ఖలీఫతుల్ మసీహ్ అల్‌ఖామిస్ అయ్యదహుల్లాహుతఅలా బినస్రిహిల్ అజీజ్ ప్రపంచ గొప్ప నాయకులకు, గొప్ప పార్లమెంట్లకు మరియు శాసన సభలకు వెళ్ళి ప్రపంచాన్ని ఆ అపాయంతో హెచ్చరిస్తున్నారు.

కావున హుజూర్ అన్వర్ గారు ఇంగ్లాండ్‌లో అహ్మదియ ముస్లిం జమాత్ శతాబ్ది వేడుకల సందర్భంగా 11-జూన్- 2013న లండన్ పార్లమెంటు హౌస్‌లోని తన ప్రసంగంలో ఇలా తెల్పినారు;- "హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) తన జీవితమంతటినీ ప్రపంచంలో శాంతి స్థాపనకే అంకితం చేసినారు. అదే వారి ఉన్నత లక్ష్యము. ప్రవక్త ముహమ్మద్ (స.అ.స) ఎటువంటి తీవ్రవాద బోధనలను తీసుకురాలేదని, మానవాళి గుర్తించి, అర్థం చేసుకునే రోజు ఖశ్చితంగా వస్తుంది. ప్రవక్త ముహమ్మద్ (స.అ.స) కేవలం శాంతి, సౌభ్రాతృత్వ సందేశాన్ని మత్రమే తీసుకువచ్చినారని మానవాళి అర్థం చేసుకుంటుంది....అహ్మదియ్య ముస్లిం జమాత్ ఈ బోధనల పైనే నడుస్తూ, వీటి ప్రకారమే జీవితాన్ని గడుపుతున్నది. పరస్పర అవగాహన, మత సామరస్యము మరియు దయతో కూడిన ఈ బోధనలనే మేము ప్రపంచపు అంచుల వరకు వ్యాపింపజేసే పనిలో నిమగ్నమై ఉన్నాము. అహ్మదియ ముసల్మానులమైన మేము మాత్రమే, ప్రవక్త (స.అ.స) యొక్క చారిత్రక, అనిర్వచనీయ మరియు సాటిలేని జాలి, ప్రేమాభిమానాలను ప్రదర్శించేవారము" (ప్రపంచ సక్షోభం మరియు శాంతికి మార్గం- 138,139)

అహ్మదియ ముస్లిం జమాత్ ఇగ్లాండ్ తొమ్మిదవ వార్షిక శాంతి సమ్మేళనంలో వారు (అ.బి.అ) ఇలా తెల్పినారు;- "అహ్మదియ ముస్లిలమైన మేము, మా శక్తి మేరకు ప్రపంచాన్నీ మరియు మానవాళిని విధ్వంసం నుండి రక్షించే, పనిలో నిమగ్నమైవున్నాము. ఎందుకంటే...ఈ కాలంలో మేము అల్లాహ్ తఅలా పంపిన మసిహ్ మౌఊద్‌ను, ఈ కాలపు ఇమామ్‌గా విశ్వసించినాము. వారు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం యొక్క సేవకునిగా అవతరించినారు. మేము, మా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) బోధనల పై మనస్ఫూర్తిగా నడుచుకుంటాము కాబట్టి, ప్రపంచ పరిస్థితుల పట్ల మా హృదయాలు అత్యంత బాధ మరియు ఆవేదన చెందుతున్నాయి. మానవాళిని విధ్వంసం మరియు ఆపదల నుండి రక్షించాలనే, మా ప్రయత్నాల వెనుక ఈ బాధా,ఆవేదన పని చేస్తున్నందు వల్లనే, నేను మరియు సమస్త అహ్మదీ ముస్లింలు ప్రపంచ శాంతి స్థాపనలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించే కృషి చేస్తున్నారు"

(ప్రపంచ సంక్షోభం మరియు శాంతికి మార్గం- 50)

హుజూర్, 11-జూన్- 2013న లండన్ పార్లమెంటు హౌస్‌లోని తన ప్రసంగంలో ఇలా తెల్పినారు;- "ఈ కాలంలో ప్రపంచ శాంతి, మతసామరస్యాన్ని స్థాపించేందుకై, ప్రజలందరు ఒకరినొకరు, సర్వ ధర్మాలను గౌరవించుకోవాల్సిన అవసరం ఉన్నది. లేదంటే తీవ్రపరిణామాలను ఎదుర్కోవలసి వస్తుంది. ప్రపంచం ఒక కు:గ్రామంగా మారిపోయింది. కావున పరస్పరం గౌరవించుకోకుంటే, శాంతి స్థాపనలో ఐఖ్యత కొరవడితే, ఆ నష్టం కేవలం స్థానిక ప్రజలు లేదా పట్టణం లేదా ఏదో ఒక్క దేశానికే, పరిమితం కాదు, యావత్ ప్రపంచ వినాశనానికి దారితీస్తుంది. గత రెండు ప్రపంచ యుద్ధాల భయంకర విధ్వంసం గురించి మనందరికి తెలుసు. కొన్ని దేశాల చర్యల వల్ల మరో ప్రపంచ యుద్ధ ముప్పు పొంచివున్న సూచనలు కన్పిస్తున్నాయి. ఒక వేళ మరో ప్రపంచ యుద్ధమే మొదలైతే, సుదీర్ఘకాలం పాటు ఉండే' దాని విధ్వంసం నుండి పాశ్చాత్య దేశాలు కూడా తీవ్రంగా ప్రభావితమవుతాయి. రండీ.... అటువంటి విధ్వంసం నుండి మనల్ని, మనం రక్షించుకొందాం, రండీ... యుద్ధం వల్ల కలిగే దయనీయ మరియు భయానకమైన పరిణామాల నుండి మన భవిష్యత్ తరాలను కాపాడుకొందాం. ఎందుకంటే.. ఆ భయంకరమైన యుద్ధం ఖశ్చితంగా అణు యుద్ధమే అవుతుంది. మరియు ప్రపంచం కూడా ఖశ్చితంగా అటువంటి యుద్ధం దిశగానే వెళుతున్నది. ఈ భయానక పరిస్థితుల నుండి భయటపడాలంటే న్యాయం, విశ్వసనీయత మరియు నిజాయితిని ఆచరిస్తూ, విద్వేశాలను రేపి ప్రపంచ శాంతిని నాశనం చెయ్యాలని చూసే వర్గాలకు విరుద్ధంగా

ఏకమై, వారిని ఆపాలి. ఈ విషయంలో అల్లాహ్ తఅలా ప్రపంచ శక్తులకు తమ భాధ్యతలను, కర్తవ్యాలను నీతి, నిజాయితీతో నిర్వర్తించే సౌభాగ్యాన్ని ప్రసాధించాలని, ఆకాంక్షిన్తూ నా మననస్పూర్తిగా దుఆ చేన్తున్నాను. (ఆమీన్)'' (ప్రపంచ సంక్షోభం మరియు శాంతికి మార్గం-140,141)

గౌరవ శ్రోతలారా! మానవ మహోపకారి హ్జ్రత్ ముహమ్మద్ (స.అ.స) జీవితంలో "హజ్జతుల్ విదా" (చిట్టచివరి హజ్) గా ప్రఖ్యాతిగాంచిన హజ్‌లో చేసిన ప్రసంగం సర్వమానవాళిని తలెత్తుకుని నిలబడేలా చేసింది. మరియు అది ప్రళయదినం వరకు ప్రపంచ మానవాళికి మానవత్వాన్ని బోధిస్తుంది.

వారు(స.అ.స), 9 హిజ్రి 11 జుల్‌హజ్జ నాడు ఆ నాటి ముస్లిములందరి సమక్షంలో ఇచ్చిన ఖుత్బాలోని కొంత భాగం ఇలా ఉంది;- "ఓ ప్రజలారా! నామాటలను శ్రద్ధగా వినండి! మీ దేవుడు ఒక్కడే అలాగే మీ తండ్రి కూడ ఒక్కడే (మీరందరు ఆదం సంతతికి చెందినవారే). కనుక ఏ అరబు వానికి అరబ్‌యేతరునిపైగానీ, ఏ అరబ్‌యేతరునికి అరబులపైగానీ మరియు ఏ తెల్లవానికి, నల్లవానిపైగానీ,ఏ నల్లవానికి, తెల్లవాని పైగానీ ఎలాంటి ఆధిక్యత లేదు(దైవ భీతిలో తప్ప). అల్లాహ్ దృష్టిలో మీలో అందరి కంటే ఎక్కువ దైవ భీతి, సత్కర్మలు చేసే వారే గొప్పవారు" ఇంకా ఇలా తెల్పినారు;- "మీరంతా ఏ జాతికి, ఏ స్థాయికి చెందినను మానవులుగా మీరందరు సమానులే. ఇట్లనుచు తమ రెండు చేతులను పైకి లేపి వాటి వ్రేళ్ళను కలిపి ఈ రెండు చేతుల వ్రేళ్ళు సమానంగా వున్నట్లే మానవులైన మీరందరు పరస్పరం సమానులే. పరస్పరం మీరు ఒకరి పై, మరొకరు తమ ఆధిక్యము, వశిష్ఠత ప్రదర్శించు హక్కు లేదు. పరస్పరం మీరందరు సోదరులే".

వారు (స.అ.స) సుదీర్ఘంగా ప్రసంగించారు. అందులో తమ క్రింది వారితో, బానిసలతో మరియు స్త్రీలతో ఉత్తమంగా ప్రవర్తించాలని ఉపదేశిస్తూ చివరిగా ఇలా తెల్పినారు;-"ఈ ఆదేశాలు ఈరోజు, రేపటి వరకే పరిమితం కాదు, మీరు అల్లాహ్‌తో కలిసే రోజు వరకు వర్తిస్తాయి. ఇంకా ఇలా తెల్పినారు; నేడు నేను మీకు బోధింస్తున్న ఈ విషయాలను ప్రపంచ నలువైపులా వ్యాపింపజేయండి. ఎందుకంటే... నేడు నాతో ప్రత్యక్షంగా వింటున్న వారికంటే నాతో వినని వారే ఎక్కువగా ఆచరించే అవకాశం గలదు" (బుఖారీ కితాబుల్ మఘాజీ బాబ్ హజ్జతుల్ విదా)

భారతదేశ ఒక తత్వవేత్త, అనేక పుస్తకాల రచయిత మరియు 2011సం॥లో భారత ప్రభుత్వంచే పద్మశ్రీ అవార్డు గ్రహీత' మిస్టర్ కే.యస్. రామకృష్ణారావు గారు 1996వ సం॥లో, ప్రవక్త హ్జ్రత్ ముహమ్మద్ (స.అ.స) పవిత్ర జీవితంలో మానవ విలువల స్థాపన కొరకు చేసిన కృషికి ప్రభావితుడై, ఈ విధంగా ప్రసంశించినాడు (ఇంగ్లీషు నుండి తెలుగు అనువాదం);- "హ్జ్రత్ ముహమ్మద్(స.అ.స) ప్రవేశపెట్టిన విశ్వ మానవ సోదరభావ సిద్ధాంతాలు, మానవ సమానత్వ బోధనలు మానవ సామాజిక అభివృద్ధిలో వారు చేసిన గొప్ప కృషికి నిదర్శనంగా నిలుస్తాయి. సర్వ మతాలు దీన్నే బోధించినప్పటికీ, ఇస్లాం ప్రవక్త(స) దీన్ని ఆచరించి చూపించినారు. శతాబ్దాల తర్వాత ఐక్యరాజ్య భావన పెంపొందితే, వర్ణ, వర్గ ఈర్ష్యాద్వేశాలు అంతమై, మానవులందరి హృదయాలు ప్రేమతో నిండినప్పుడు వీటి ప్రాముఖ్యత తెలుస్తుంది కావచ్చు. అరబ్బుల్లో పిత్రార్జితాన్ని బలవంతంగా ఆక్రమించుకొనే సాంప్రదాయం ఉండేది. కానీ ఇస్లాం బలహీనుల పక్షాననిలిచి, స్త్రీలకు మరియు తల్లిదండ్రులకు ఆస్థిలో వాటా కేటాయించింది. ప్రజాస్వామ్య మొదటి విద్యాలయంగా పిలువబడే ఇంగ్లాండులోనూ ఇస్లాం యొక్క ఈ విధానాన్ని అవలంభిస్తూ 1881వ సం॥లో "ది మారీడ్ ఉమెన్స్ ఆక్ట్" వివాహిత స్త్రీ చట్టం పేరుతో ఒక చట్టాన్ని చేసినారు. చారిత్రాత్మక ఆధారాల ద్వారా తెలుస్తున్నదేమిటంటే, హ్జ్రత్ ముహమ్మద్ (స) సమకాలికులు, వారు శత్రువులైనా, మిత్రులైనా ప్రవక్త(స) సుగుణాలు, మచ్చలేని ప్రవర్తనా, దైవ భక్తి, ధర్మనిష్ఠతలేగాక; జీవిత ప్రతి రంగంలోనూ మరియు మానవ అలవాట్లు, నడవడికల్లోనూ అతని నడవడికే అత్యుమత్తమమైందని అంగీకరిస్తారు...ఒక నిజాయితీ గల మనిషి దైవం యొక్క ఉత్కృష్ట సృష్టి అంటారు. ప్రవక్త ముహమ్మద్ (స) నీతి,నిజాయితీ మరియు విశ్వసనియతల్లో అత్యున్నత స్థానం కలవారు. వారిలో మానవత్వం నిండి ఉన్నది. ప్రవక్త (స) ఆత్మ మానవాళి ప్రేమాభిమానం, సానుభూతితో నిండి వున్నది. మానవ సేవ, మానవ విలువల స్థాపన మరియు వారి సంస్కరణ, మానవ విద్య, దానవుణ్ణి మానవునిగా మార్చడమే వారి(స) ముఖ్యోద్దేశ్యము, జీవిత లక్ష్యము. మానవాళికి మేలు చెయ్యడమే తన జీవిత ఏకైక లక్ష్యం, ప్రధాన పద్ధతి అని వారి ఆలోచనలు, మాటలు మరియు నడవడిక ద్వారా స్పష్టంగా తెలుస్తున్నది" (ఉస్వయో ఇన్సానే కామిల్ (స) రచన హాఫిజ్ ముజఫ్ఫర్ అహ్మద్ సాహెబ్ -పుట/ 628-629)

అహ్మదియ జమాఅత్ స్థాపకులు హ్జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్, తన ఒక పద్యంలో ఇలా తెల్పినారు;- కహ్తే హైం యూరప్ కే నాదాం యే నబీ కామిల్ నహీం

వహ్షీయోం మే దీ కా ఫైలానా యే క్యా ముష్కిల్ థా కార్
పర్ బనానా ఆద్మీ వహ్షీ కో హై ఇక్ మొజజహ్
మఆనియో రాజె నబువ్వత్ హై ఇసీ సే ఆషికార్

అనగా;- యూరప్ అవివేకులు ఈ ప్రవక్త, పరిపూర్ణమైన ప్రవక్త కాదు,... అనాగరికుల్లో ధర్మాన్ని వ్యాపింపజేయటం ఏమైనా కష్టమైన పనా? అంటుంటారు. కానీ అనాగరిక మానవున్ని ఉన్నత నైతికత గల మానవుగా మార్చడమే ఒక చమత్కారము. దీనిద్వారానే ప్రవక్తృత్వ ఘణత బహిర్గతమవుతుంది.

హ్జ్రత్ ముహమ్మద్ (స.అ.స) యొక్క చమత్కారాల్లోని ఒక చమత్కారం ఏమిటంటే..అనాగరిక మరియు జంతులక్షణాలు గల జాతిని మానవులుగా మార్చినారు. మరియు మానవులను, నైతిక విలువలు గల మానవులుగానూ, నైతికత విలువలు గల మానవులను దైవదాసులుగానేగాక దైవ స్వరూపులుగానూ మార్చినారు. ఇలా మానవ విలువలను శిఖరాగ్రానికి చేర్చినారు.

యారబ్బి సల్లి అలా నబియ్యిక దాయిమన్ -
ఫీ హాజిహిద్దున్యా వ బఅసిన్ సానీ
అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వఅలా ఆలి ముహమ్మదిన్ వ్వ బారిక్ వసల్లం ఇన్నక హమీదుమ్మజీద్

(ఆమీన్)


హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారిఉపదేశము:-

ముస్లింల విశ్వాస స్థితులు చాలా బలహీనమైనవి. వారు ఇస్లాం భావము, ఉద్దేశములను గూర్చి ఏ మాత్రం అవగాహన కల్గి లేరు.

మేము లా ఇలాహా ఇల్లలాహ్‌ను పఠిస్తాము. అనగా ముస్లింలు లా ఇలాహా ఇల్లల్లాహ్ పఠిస్తారు, నమాజ్‌లు సల్పుతాము, రమజాన్ మాసంలో ఉపవాసములు ఉంటాము, జకాత్ కూడ చెల్లిస్తాము. అలాంటప్పుడు మాలో ఇస్లాంకు భిన్నమైన ఆచారాలు ఎక్కడున్నాయి? అని వారు గ్రహించడం లేదు. కాని నేను వారికి తెల్పునదేమనగా వారు ఆచరించు కార్యములన్నియు సత్కార్యముల పరంగా లేవు. ఒకవేళ వారి ఆచరణలు సత్కార్యములలో లెక్కించబడినచో వాటికి పుణ్యఫలములు ఎందుకు దక్కడం లేదు?. అన్ని రకాల చెడులు, అల్లరుల నుండి పూర్తిగా దూరమైనప్పుడే అవి సత్కార్యములు అనబడును. కాని వారికి ఇంతటి భాగ్యము ఎక్కడిది?.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 343)





నేడు మనము చూసినచో అన్నిటి కంటే ఎక్కువ అశాంతి, హింసా ముస్లిం దేశాలలోనే మనకు కనిపిస్తుంది. ముసల్మానుల వర్గాలలోనే మనకు కనిపిస్తుంది. ఒకరు మరొకరి తలలను నరుకుంటున్నారు. లా ఇలాహా ఇల్లల్లాహ్ పఠించు వారే లా ఇలాహా ఇల్లలాహ్ పఠించు మరొకరి రక్తంను చిందిస్తున్నారు. వారి హక్కులను హరించి వేస్తున్నారు. అన్ని రకాలుగా ఇతరులకు నష్టమును కల్గించుటకు ప్రయత్నిస్తున్నారు. వీరు ఆచరిస్తున్నది పవిత్ర ఖుర్ఆన్ బోధనలకు అనుగుణముగానే ఉన్నదా?. వీరు ఆచరిస్తున్నది కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శనమునేనా?. అన్ని చోట్ల ప్రాపంచిక ప్రయోజనాలే ఆధిక్యతను చాటుచున్నవి. ఒక ధర్మము పేరును ప్రస్తావించిన కూడ దాని ద్వారా కూడ తమ రాజకీయ ప్రస్తావనంను మెరుగు పరుచుకోవాలనే ఉద్దేశంతోనే లేదా తమ ప్రభుత్వాలను కాపాడుకోవడానికి లేదా తమ పార్టిని ప్రభుత్వంలోకి తీసుక రావడం కోసం ప్రస్తావిస్తున్నారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత ఆదర్శమును గూర్చి హజ్రత్ ఆయిషా (ర) తెలిపిన పదాలు చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించదగినవి. " కాన ఖులుఖుహు ల్ ఖుర్ఆన్" (మస్నద్ ఇమాం అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 8, పుట 305) అనగా వారి జీవితమును, వారి దైనందిన కార్యక్రమాలను గూర్చి తెలుసుకోదలచినచో పవిత్ర ఖుర్ఆన్ పఠించుము. అందులో వీటికి తగిన వివరములు గలవు. ఈ ఆదర్శమును వారు కేవలం తమ అనుచరులు ఆచరించుటకు మాత్రమే నెలకొల్పిరి, అంతేగాని కేవలం నినాదాలు చేయడం కోసం కాదు. కేవలం లా ఇలాహా ఇల్లల్లాహ్ అని ఉచ్చరిండం వలనే నాతో మీకు స్వచ్ఛమైన అనుబంధము ఏర్పడదు. కావున ఒకవేళ మీరు నా అభిమానమును కోరుకున్నచో మీరు నా ప్రియ దాసున్ని అనుచరించుము అని అల్లాహ్ తాలా కూడ ఈ విషయమునే తెలిపెను. అతని ఆదర్శమును అనుచరించనప్పుడే మీరు నా ప్రీతికి పాత్రులగుదురు. అప్పుడే మీకు అల్లాహ్ తాలా యొక్క ఆ సామిప్యపు స్థాయి మీకు దక్కుతుంది. అలా కానిచో మీరు కేవలం నినాదాలకే పరిమితమైపోతారు. అల్లాహ్ తాలా ఈ విషయాన్ని ఈ విధముగా తెలిపెను. **ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహా ఫత్తబిహూని యుహ్‌బిబ్ కుముల్లాహు వ యఘ్‌ఫిరులకుం జునూబకుం, వల్లాహు ఘఫూరుర్ రహీం.** (ఆలే ఇమ్రాన్ : 32).అనగా నీవిట్లనుము: మీకు అల్లాహ్ పట్ల ప్రేమ యున్నచో నన్ను అనుచరించుము. ఫలితముగా మీ తప్పులను అతడు క్షమించును. అల్లాహ్ నిశ్చయముగా క్షమాగుణ ప్రపూర్ణుడు, పరమ కారుణ్య మూర్తి.

అల్లాహ్ తాలా ప్రేమను ఆశించు వారి పరిస్థితి నేటి ముస్లింల వలె ఉండునా?. సాధారణ ముస్లిం ప్రజానికం ఉలమాలను అల్లాహ్ సామిప్యం గలవారని భావిస్తుంటారు. అతనికి అనుగ్రహ ప్రీతులని భావిస్తుంటారు. కాని నేడు ప్రపంచములో వారే అలజడులను, అల్లకల్లోల పరిస్థితులను నెలకొల్పుటకు కారకులగుచున్నారు. నేడు పాకిస్తాన్‌కు చెందిన పత్రికల వారు, విశ్లేషకులు ఈ విషయాన్ని ప్రచురిస్తునే ఉన్నారు. మీడియా ప్రసారాలలో కూడ నేటి ముస్లిం సమాజపు దీన స్థితికి కారకులు ఉలమాలే అని చర్చిండం జరుగుతుంది. కావున నేటి ఉలమాల పరిస్థితియే పవిత్ర ఖుర్ఆన్ మరియు సున్నత్‌ల వాస్తమును బోధించుటకు ఒక వ్యక్తి కావాలని ఆశిస్తున్నది. కావున అల్లాహ్ తాలా తన వాగ్దానము ప్రకారం అతనిని అవతరింపజేసెను. కాని ఉలమాలు స్వయముగా వారి బోధనలను వినుటకు సిద్ధముగా లేకపోవడమే గాకా సామాన్య ప్రజానికాన్ని కూడ వినకుండా చేస్తున్నారు. అంతేగాకా అల్లాహ్ తాలా వైపు నుండి వచ్చిన వారిని తిరస్కరిస్తూ వారిపై అవిశ్వాస తీర్మాణాలు చేస్తూ, ప్రపంచములో అశాంతి, అభద్రత భావంతో కూడిన ఒక ఆందోళనను వారు సృష్టించారు.

ఏది ఏమైనప్పటికి వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అభిమానుడే అనే విషయము మనందరికి తెలుసు. కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించిన ధర్మ శాస్త్రమును సంపూర్ణ స్థాయిలో ప్రచారం చేయుటకై వారిని అల్లాహ్ తాలా అవతరింపజేసెను. పవిత్ర ఖుర్ఆన్ యొక్క విజ్ఞానం, భావాలు మొ॥ నవి అన్ని మనకు వారి ద్వారనే బోధించబడ్డాయి. అన్ని సందర్భాలలో వారు పవిత్ర ఖుర్ఆన్ బోధనల ద్వారనే మనకు మార్గదర్శనం చేసిరి. ఆ క్రమంలోనే వారు ఈ సూక్తిని అనగా **ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహా ఫత్తబిహూని యుహ్‌బిబ్ కుముల్లాహు** వివిధ సందర్భాలలో, వివిధ రకాలుగా విశ్లేషించి మనకు తెల్పిరి. ఈ విశ్లేషణలే మనలను అల్లాహ్ తాలా సామీప్యంనకు చేర్చి, అతని ప్రియమైన దాసులుగా మార్చి , అన్ని రకాల అలజడుల నుండి దూరముండునట్లు చేయును. ఇవి గాకుండా ముసల్మానులకు జీవితంను ప్రసాదించి, వారు నివసిస్తున్న దేశాలలో శాంతిని స్థిరపర్చుతూ, ఇస్లాం వైభవమును, ఘనతను ప్రపంచముపై చాటి చెప్పుటకు మరే విధమైన మార్గము లేదు. హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వచ్ఛతతో అనుసరించినప్పుడే పుణ్యఫలములు లభించును. అలా కానిచో లా ఇలాహా ఇల్లల్లాహ్ అనే నినాదం మరియు ముహమ్మద్ రసూలుల్లాహ్ అనే నినాదము రెండు నిష్ప్రయోజాలే అవును.

ఒకచోట వారిట్లనిరి: "ప్రాపంచిక వ్యామోహమే ముసల్మానులలో వర్గపోరుకు దారి తీసింది. ఎందుకనగా కేవలం అల్లాహ్ తాలా ప్రీతి ఉదే&ధశమైనచో ఫలాన వర్గమ నియమ నిబంధనలు స్పష్టముగా ఉన్నవి అని దానిని స్వీకరించి ఆచరించేవారు. కాని నేడు ప్రాపంచిక ప్రేమ వలన దుష్టత్వము ఏర్పడుచున్నందున ఇటు వంటి వారిని ముస్లిములని ఎట్లందురు. వారి నడవడిక ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం అడుగుజాడలో లేదు. అల్లాహ్ తాలా ఇట్లు అనెను. **ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహా ఫత్తబిహూని యుహ్‌బిబ్ కుముల్లాహు** అనగా మీరు అల్లాహ్ తాలను ప్రేమిస్తున్నచో నన్ను అనుసరించుము. అల్లాహ్ తాలా మిమ్ములను మిత్రులుగా చేసుకొనును. కానిప్పుడు అల్లాహ్ తాలా ప్రేమ బదులు రసులుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణ బదులు ప్రాపంచిక ప్రేమకు ప్రాధాన్యత నిస్తున్నారు. దీనినే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణా అందురా?. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచమును అనుసరించేవారా?. నవూజ్ బిల్లాహ్ వారు వడ్డి తీసుకునే వారా?. లేదా వారు దైవాదేశము పట్ల నిర్లక్ష్యము వహించేవారా? మఅజల్లాహ్ వారిలో దాంబికముండేదా?, చెడును విని సమ్మతించేవారా?. ప్రపంచమునకు ధర్మముపై ప్రాదాన్యత ఇచ్చేవారా? గ్రహించగలరు. అనుసరణ అనగా కేవలం వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమును ఆచరించుట. అప్పుడు అల్లాహ్ తాలా ఏవిధముగా కరుణించునో చూడగలరు. "

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 348-349)

కాని నేడు ముస్మనుల వాస్తవిక స్థితికి అల్లాహ్ తాలా స్పందన అందుకు భిన్నముగా ఉన్నది. వారి స్థితి క్షిణించినది అని అది కూడసాక్ష్యమిస్తుంది. దేశాలు పరస్పరం జగడమాడుచున్నాయు. ఒక ముస్లిం దేశం మరొక ముస్లిం దేశంతో యుద్దము చేయుటకు ముస్లిమేతరుల వద్దకు వెళ్ళి సహాయమును అడుగుచున్నాయి.

నిజమైన పుణ్యము మానవుడు ఏ విధముగా పొందగలడు, దైవానుగ్రహమును మానావుడు ఏవిధముగా సాధించగలడు. అల్లాహ్ తాలా ప్రీతిని మానవుడు ఏ విధముగా పొందగలడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ అనుగ్రహములను ఏ విధముగా పొందినారు?. ... ఈ విషయాలన్నింటిని గూర్చి వారు (అ) ఈ విధముగా తెల్పిరి:

"నేను నిజమును చెప్పుచున్నాను ( నా అనుభవముతో చెప్పుచున్నాను) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వస్లం అనుసరణలో లీనము కానిదే ఏ వ్యక్తి నిజమైన పుణ్యమును సాధించలేడు. అల్లాహ్ తాలా ప్రీతిని పొందలేడు. గొప్ప పవిత్రతత కలిగిన ఆత్మ వరములు, శుభములు, జ్ఞానములు, సత్య స్వప్నములు పొందలేడు. దీని ఆధారము అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్ నుండి లభించును. **ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహా ఫత్తబిహూని యుహ్‌బిబ్ కుముల్లాహు** అల్లాహ్ తాలా ఆచరణ, సజీవ నిదర్శనమునకు సాక్ష్యము నేనే. "

(మల్ఫూజాత్ సంపుటి : 1, పుట 204, 1985).

ఈ కాలంలో అల్లాహ్ తాలా నాతో సంభాషిస్తున్నాడు. ఎందుకనగా నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికిలో లీనమైపోయాను. వారిని అనుసరించాను. అందుకే అల్లాహ్ తాలా నాతో అభిమానంతో మసలుచున్నాడు.

ఈ సంపూర్ణ అనుచరణ వలన అల్లాహ్ తాలా వారికి అప్పగించిన కార్యము గురించి వారిట్లనిరి. "కనుమరుగైనా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును మరల స్థాపించుటకు పవిత్ర ఖుర్ఆన్ సత్యములను ప్రపంచానికి తెలుపుటకు నేను పంపబడ్డాను. ఈ కార్యములన్ని కొనసాగుచున్నాయి. కాని కనులు మూతలు పడ్డవారు మాత్రం వీటిని చూడలేరు.

( మల్ఫూజాత్ సంపుటి 5, పుట 14, ఎడిషన్ 1985)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 26 JAN 2023 Issue No. 4.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

మరొక చోట ఈ సూక్తిని వివరిస్తూ వారు (అ) ఇట్లనిరి:

“వారితో ఇట్లనుము: ఒకవేళ మీరు అల్లాహ్ ప్రీతిని పొందదలచినచో, మీ పాపములు క్షమించబడాలని చూసుకున్నచో అందుకు ఒకటే మార్గము గలదు. అది కేవలం నన్ను అనుసరించడం. (పైన పేర్కొనబడిన సూక్తి యొక్కఅర్థం ఇది) నా అనుసరణ మిమ్ములను దైవాను గ్రహముల నుండి నిరాశ చెందించదు. పాపములను క్షమింపజేయును. అంతేగాకా అల్లాహ్ తాలా ప్రీతిని పొందునట్లు చేయును. కాని మేము అల్లాహ్ తాలా ప్రీతిని అశిస్తూన్నామని మీరు చేయు వాగ్దానాలు మీరు నన్ను అనుసరించినప్పుడే నిజమవును. ” (అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను). మరల వారిట్లనిరి: “ ఈ సూక్తి ద్వారా తెలియు వాస్తవమేమనగా, మానవుడు స్వయముగా ఏర్పాటు చేసుకున్న ఆరాధనల విధానాలతో, జప తపాలతో దేవుని ప్రీతిని పొందలేడు. ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం అభిమానంలో లీనము కానంత వరకు అల్లాహ్ తాలా అనుగ్రహములు, శుభములు ఎవరిపై అవతరించవు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో లీనమైనవారికే, వారిని అనుసరించే వారికే, అందుకై అన్ని రకాల మరణాలను స్వీకరించుటకు సిద్ధముగా ఉన్న వారికే అల్లాహ్ తాలా అనుగ్రహములను, ప్రేమాను రాగాలను అందించబడుతాయి. విశ్వాసపు తేజస్సులు అనుగ్రహించబడుతాయి. అవి అన్యారాధనల నుండి మానవునికి ముక్తి ప్రసాధిస్తాయి. పాపముల నుండి దూరం చేసి, ఈ ప్రపంచములోనే ఒక పవిత్ర జీవితంను ప్రసాధిస్తుంటాయి. మానవ ప్రేరిపిత కోరికలను, ఉద్రేకాలను హృదయ అంధాకారముల నుండి దూరం చేయును. ఈ విషయం వైపే ఈ క్రింది హదీస్ సూచిస్తున్నది. ” ( ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిరి: ) “ అనల్ హాషిరు, అల్లజి యూషరున్నాసు అలా ఖదిమి. అనగా నేను ఆ మృతులను లేవనెత్తే వాడిని, ఎవరి పాదాల నుండి ప్రజలు లెవనెత్తబడుదురో. ”

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 183).

అనగా ఆధ్యాత్మిక మృతులను సజీవులుగా చేయువారు. వారి (స)ని అనుసరించే వారు అల్లాహ్ తాలా ప్రీతి పాత్రులకు అర్హులగుదురు.

మరొక చోట వారు ఈ విషయమును వివరిస్తూ ఇట్లనిరి:

“గొప్ప అనుగ్రహముల కోసం అల్లాహ్ తాలా ఒకే మార్గమును తెరిచెను. అనగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడం. ఈ సూక్తిలో అల్లాహ్ తాలా స్పష్టముగా తెలిపెను. **ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహ్ ఫత్తబిహూని యుహ్‌బిబ్ కుముల్లాహు** అనగా నన్ను అనుసరించుము. అల్లాహ్ మిమ్ములను మిత్రులుగా చేసుకొనును. నామ మాత్రముగా ప్రార్థన చేయగలరని దీని భావము కాదు. ఇదే ధర్మ వాస్తవమైనచో నమాజ్‌ను ఏ మంటారు?. ఉపవాసమును ఏమంటారు?. స్వయముగా తామే ఒక విషయమును వీడి మరొక విషయమును పాటించినట్లగును. ( నామ మాత్రముగా నమాజ్‌లు సల్పకుండా వాటి హక్కులను చెల్లిస్తూ నమాజ్‌లు సల్పుము. వాటిని సమయాను కూలముగా సల్పవలెను. అల్లాహ్ తాలా ఆస్థానంలో నిలిచినట్లుగా నమాజ్‌లు సల్పుము. అలా కానిచో ఇవన్నియు నామ మాత్రపు నమాజ్‌లు అనబడును. ) దీని పేరు ఇస్లాం కాదు. మేక వలె తల వంచుకొని నడవడంనే ఇస్లాం అందురు. నా జీవితము, నా మరణము, నా నమజ్‌లు, నా త్యాగాలన్ని అల్లాహ్ కొరకే, అందరి కన్న ముందు నేను నా తలను వంచుతున్నాని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. ( మల్ఫూజాత్ సంపుటి 2, పుట 186)

మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ ఆరాధనలను గూర్చి తెల్పుచు మరల వారిట్లనిరి. అల్లాహ్ తాలా ఈ విధముగా ఆదేశించెను. “ నీవు వారితో ఇట్లనుము. ఒకవేళ మీరు అల్లాహ్ ప్రేమను పొందగోరినచో నన్ను అనుసరింపుము. ఫలితముగా అల్లాహ్ తాలా మిమ్ములను తన మిత్రులనుగా చేసుకొనును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సంపూర్ణముగా అనుసరించడం వలన దేవుని ప్రీతిని పొందిన వారగుదురు. దీని ద్వారా తెలియునదేమనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కరే అనుసరణకు యోగ్యులు. ”

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 115, )

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక చోట ఇట్లు తెల్పిరి:

“ మానవుడు ఎప్పటి వరకైతే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం లక్షణాలను, ఆచరణ విధానాలను, తమ మార్గదర్శకంగా, తమకు ఆదర్శప్రయామైనవిగా భావించనంత వరకు అల్లాహ్ తాలా సంపూర్ణ ప్రేమను పొందలేడు. అందుకే అల్లాహ్ తాలా ఈ విషయమును గూర్చి తెలియజేస్తూ ఇట్లు నుడివెను. **ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహ్ ఫత్తబిహూని యుహ్‌బిబ్ కుముల్లాహు** అనగా దైవ మిత్రునిగా మారుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడం తప్పని సరి. స్వచ్ఛమైన అనుసరణ వారి (స) సుగుణాలను అనుసరించు వారిలో పుట్టించును. ”

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 87)

అనగా ఒకటి ప్రార్థనల రూపంలో గలదు. రెండవది సద్గుణాల రూపంలో గలదు. నిజమైన అనుసరణ అనగా పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావించబడిన సద్గుణాలను అలవర్చుకోవడం. హజ్రత్ ఆయిషా రజియల్లాహు అనుహు ఇట్లనిరి: **కాన ఖుల్కుహు ఖుర్ఆన్** అనగా వారి సద్గుణాలను చూడదలచినచో పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించుము. అదే అందుకు వివరణ. ఈ కోణంలో కూడ మనము పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించవలసిన అవసరం ఉన్నది. ఇతరులకు చెప్పే ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించిన తరువాత పవిత్ర ఖుర్ఆన్‌ను మనము ఎంత వరకు ఆచరిస్తున్నాము. ఇది కూడ బైఅత్‌లో ఒక భాగమే. మనము సత్యమును ఎంత వరకు పాటిస్తున్నాము, న్యాయమును ఎంత వరకు అవలంభిస్తున్నాము. ప్రజల హక్కుల చెల్లింపులో మనమెంత వరకు కృషి చేయుచున్నామని మనము ఆత్మ పరిశీలన చేసుకోవలెను.

మరొక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి:

ప్రతి వ్యక్తి స్వయాన అల్లాహ్ తాలాను కలిసే సోధమతను కల్గి ఉండలేడు. ఇందుకు మధ్యస్థం అవసరం. ఆ మధ్యస్థము పవిత్ర ఖుర్ఆన్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రమే. కనుక వారిని వీడిన వ్యక్తి ఎన్నడు సఫలీకృతుడు కాలలేడు. మానవుడు వాస్తవానికి బానిస. యజమాని ఆదేశించినట్లు చేయడమే బానిస పని. కనుక ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా శుభములను పొందదలచినచో వారికి బానిసలగుము. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా ఇట్లనెను. **ఖుల్ యా ఇబాది ల్లజిన అస్రఫూ అలా అన్‌ఫిసిహిం.** అనగా తమ ప్రాణములపై దౌర్జన్యము చేసిన ఓ నా దాసులారా! ఇక్కడ బానిసలు ప్రాణులు కాదు, రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానులగుటకు వారి (స) పై దురూద్, సలాంలు పంపగలరు. వారి ఏ ఆదేశము పట్ల అవిధేయత వహించకుము. ఆదేశించిన ప్రకారము అన్నింటిని పాటించుము. ఏ విధముగానైతే అల్లాహ్ తాలా ఆదేశించినట్లు. **ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహ్ ఫత్తబిహూని యుహ్‌బిబ్ కుముల్లాహు** అనగా ఒకవేళ మీరు దేవుని ప్రీతిని పొందగోరినచో మీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సంపూర్ణముగా అనుసరించుము. రసూలే కరీం నడిచిన మార్గములో తమను తాము అర్పించుకొనుము. అప్పుడే అల్లాహ్ తాలా మీమ్ములను ప్రేమించును. ”

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 321-322)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz